ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం, 19 జూలై 2024 సంపుటి: 17 సంచిక: 76 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

మరుపురాని రోజు..

దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం

రుణమాఫీతో 16ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు

రుణమాఫీకి పాసు బుక్‌నే కొలబద్ద...

పదేళ్ల అధికారంలో రూ.21వేల కోట్లు మాఫీ చేయలేదు

సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం

నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ

రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత

వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి మాటామంతీ

హైదరాబాద్,జూలై18: ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు.... రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు మిగతా 2లో..

23 నుంచి శాసనసభ సమావేశాలు

జులై 25న బడ్జెట్!

హైదరాబాద్,జూలై18: శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది . పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, మిగతా 2లో..

రాష్ట్రంలో రుణమాఫీ పండగ

లక్షవరకు తొలిదశలో రుణాలమాఫీ

సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం

పాస్‌బుక్కులే ప్రామాణికం.. రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం

తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది

లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం

హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సభ

సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూలై18: రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను మిగతా 2లో..

ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

పరీక్షా కేంద్రం, నగరాల వారిగా వివరాలు ఇవ్వండి

ఎన్‌ఎటిని ఆదేశించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జూలై18: నీట్-యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీం కోర్టు..పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. 'నీట్- యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం మిగతా 12లో..

కుక్కలదాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం

షెల్టర్‌హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన

చిన్నపిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం

హైదరాబాద్,జూలై18: చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మిగతా 2లో..

హాల్‌టిక్కెట్లు ఇవ్వరా?

కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా హాల్‌టిక్కెట్లు ఇవ్వరా

డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

ప్రశ్నించిన హైకోర్టు... ఆగస్ట్ 28కి వాయిదా

హైదరాబాద్,జూలై18: డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు.నిరుద్యోగుల తరఫున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు.. మిగతా 12లో..

రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు వాడొద్దు

నిర్దేశించిన లక్ష్యంమేరకే ఉపయోగించాలి

బ్యాంకర్లకు డిప్యూటి సిఎం భట్టి సూచన

రుణమాఫీపై బ్యాంకర్లతో సమీక్ష

హైదరాబాద్,జూలై18: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించా లని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీచేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. మిగతా 2లో..

యూపిలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

నలుగురు మృతి, 20మందికి పైగా గాయాలు

లక్నో,జూలై18: మరోరైలు పట్టాలు తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు

వింగ్స్ టు అవర్ హెూప్స్

మొ దటి సంపుటి, రాష్ట్రపతి భవన్

హెరిటేజ్ మీట్స్ ది ప్రెజెంట్', 'కహానీ రాష్ట్రపతి భవన్ కీ'

పుస్తకాలను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

హైదరాబాద్ జులై 18, (ప్రజా జ్యోతి) కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షే మ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ 'వింగ్స్ టు అవర్ హెూప్స్ %-% మొదటి సంపుటి (ఇంగ్లి ష్, హిందీ)', 'రాష్ట్రపతి భవన్: హెరిటేజ్ మీట్స్ ది ప్రెజెంట్', 'కహానీ రాష్ట్రపతి భవన్ కీ' నాలుగు పుస్తకాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహా య మంత్రి డా. ఎల్. మురుగన్, సమాచార ప్రసార కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ నేడు విడు దలైన పుస్తకాలు భారత గణ తంత్రానికి ప్రతీక అయిన రాష్ట్ర పతి భవన్ ఘనమైన వారస త్వ సంపద అన్నారు. రాష్ట్రప తి ద్రౌపది ముర్ము గత ప్రసంగా ల సంకలనం మన ప్రజాస్వా మ్యానికి, యావత్సమా జానికి ఒక నిధి. మిగతా 2లో..

బొగ్గుగనుల వేలం రద్దుచేయాలి

రాజ్‌భవన్ ముందు కార్మికుల ఆందోళన

హైదరాబాద్,జూలై18: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులను మిగతా 12లో..

రైతుబంధు నిధుల దారిమళ్లింపు

7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కేటీఆర్

హైదరాబాద్,జూలై18: రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక

తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

ప్రత్యేకపూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ

స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన అధికారులు

పూరీ,జూలై18: పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మిగతా 12లో..

హరీష్‌రావు .. ఎక్కడ నీ రాజీనామా?!

రైతురుణమాఫీ సవాల్ ఏమయ్యింది?

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్న

జగిత్యాల,జూలై18: హరీష్‌రావు ..నీ రాజీనామా పత్రం ఎక్కడ? అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పై కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం చేసిన మంచి పనిని హర్షం వ్యక్తం చేయాలని తెలిపారు. భారతదేశ చరిత్రలో రైతు రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగ్గ కార్యక్రమం అన్నారు. రైతుబంధుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదన్నారు. రైతుబంధు యథావిధిగా అమలవుతుందన్నారు. రైతు రుణమాఫీని మిగతా స్టేట్ రౌండప్ లో

సంపాదకీయం

అబద్ధాల ప్రచారంలో ఆరితేరారు !

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారాన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ధి ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

మరుపురాని రోజు..

మొదటిపేజీ తరువాయి..

హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా,తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టు కునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణమాఫీ చేయకపోవడం తో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్ద అని ముఖ్యమంత్రి తెలిపారు.భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుంటారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సి ఉంటే, గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకు రూ.7 వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వలేక పోయిందని, ఆర్థిక ఇబ్బందులున్నా ఎనిమిది నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాము అడగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని సవాళ్లు విసిరిన వారు గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామా అని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. రూ.లక్ష రుణమాఫీ అయిన పది మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ (తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్ (చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి (లేమూరు), బండి జగదాంబ (గూడూరు), ఎర్రా అండాలు (ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య (పెద్ద ఎల్కచర్ల-జిల్లేడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య (అగిర్యాల-కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ (తుమ్మలూరు-మహేశ్వరం మండలం), అరకోటం శారద (ముక్తమదారం-కడ్తాల్ మండలం), విట్యాల అండాలు (కృష్ణ నగర్-ఫరూఖ్ నగర్ మండలం), మల్లిగారి మాణిక్య రెడ్డి (గోపులారం-శంకర్‌పల్లి మండలం) రుణమాఫీ చెక్కులు అందుకున్నారు. రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెం నుంచి కుతుంబాక సీతారాం, నాగర్ కర్నూల్ జిల్లా రామాపురం నుంచి రాములమ్మ, నల్గొండ జిల్లా నుంచి తిప్పర్తి రాజు, సంగారెడ్డి నుంచి కర్రోళ్ల శివయ్య, నారాయణపేట జిల్లా ధన్వాడ నుంచి కురువ లక్ష్మి, నిజామాబాద్ జిల్లా బోధన్ నుంచి రవి, ఆదిలాబాద్ జిల్లా తాంసీ నుంచి గుర్రి మహేందర్ తదితరులు సీఎంతో మాట్లాడారు.రుణమాఫీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేసిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రైతుబంధు నిధుల దారిమళ్లింపు

మొదటిపేజీ తరువాయి..

చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పాపు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు.2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

యూపిలో పట్టాలు తప్పిన ఎక్స్‌ప్రెస్ రైలు

మొదటిపేజీ తరువాయి..

కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం 13 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని రైళ్లను రద్దు చేశారు.

23 నుంచి శాసనసభ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

రాష్ట్రంలో రుణమాఫీ పండగ

మొదటిపేజీ తరువాయి..

ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధారించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం అని వివరించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. దీనికి ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే వివిధ పథకాల కోసం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. మొత్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండో విడత రుణమాఫీకి రూ.8వేల కోట్లు అవసరమని అంచనా. రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి రూ.15వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మకరోజని, ఇది రైతులకు పండుగరోజని అన్నారు. ఇబ్బందులు ఎదురైనా, జనాలు అపహాస్యం చేసినా రైతుల రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని.. బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేసి చూపించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సలహాదారు కె. కేశవరావు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుండడంతో గాంధీ భవన్ లో భారీగా సంబరాలు జరిగాయి. ప్రభుత్వం రూ.2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలిదశలో రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈరాష్ట్రంలో ఉన్న షెడూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వ యకర్తగా వ్

సి.ఏం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న సిర్పూర్ అర్.ఏం.పి లు

సిర్పూర్ టి ప్రజాజ్యోతి జులై 19

మండల కేంద్రంలోని మణికంఠ క్లినిక్ యందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యుడు దాస్

మాట్లాడుతూ మా అర్.ఏం.పి కుటుంబసభ్యుల మొఖం మీద చిరునవ్వును చూపించారని అన్నారు.

ప్రభుత్వాలు మారిన మా అర్.ఏం.పి కుటుంబాల బతుకులు మారలేదు కాని గంతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే చొరవ తీసుకొని అర్. ఎం.పి లను అక్కున చేర్చుకున్నదని అదే విధి విధానాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ ఏం పీ లను 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో ఇప్పటి వరకు మమ్మల్ని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు కాని ఇప్పుడు ముఖ్యమంత్రి మాత్రం ఆలస్యం చెయ్యకుండా ఎలాంటి అనర్థాలు జరుగక ముందే శిక్షణ ఇస్తామని తీపి కబురు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నాయకుల గొప్పతనం అని కొనియాడారు.మాకు అన్నివిధాలా సహకరించి మా బాధలను అర్థం చేసుకొని మాకు గుర్తింపు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టినవారు. మంత్రి సీతక్క, కొమ్రభీమ్ జిల్లా ఛైర్మెన్ కోనేరు కృష్ణారావు, సిర్పూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచర్జ్ రావి శ్రీనివాస్ లు మాకు స్ఫూర్తిగా నిలిచారు. అని తెలిపారు. ఈ కార్యమంలో సీనియర్ గ్రామీణ వైద్యులు అబ్రార్, లక్ష్మణ్, మండల కమిటీ అధ్యకుడు అజ్మెరా ఉమేష్, ట్రెసరర్ పరమేశ్ ఆజ్జూ, షాకీర్,అమృత్, అషిం,తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు అక్రమ దోపిడీ

ముడుపులకు ముడిపడ్డ అధికారం ?

కొమరం భీమ్ జూలై 18 ప్రజా జ్యోతి

మనకు స్వతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ కూడా వదలని ఆక్రమ దోపిడి ఎటు చూసినా అక్రమ దోపిడీ తప్ప మరొక్కటి కనిపించని వ్యాపార వైన్యం కొమరం భీం జిల్లా కేంద్రంలోని వివిధ మండలాల నుండి వందలాదిమంది రైతన్నలు ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తు పోతుంటారు ప్రజల నిత్యవసరా వస్తువులు అయితే నేమి రైతన్నలకు పంట సాగు సీజన్ కావడంతోని వారి అవసరాల మేరకు ప్రజలు వ్యాపారుల వద్ద అక్రమ దోపిడీకి గురికాక తప్పడం లేదు ఓవైపు ఫెర్టిలైజర్ యజమాన్యాలు మందులు ఇవ్వడంలో దోపిడీ ఎరువుల యూరియా డి ఏ పి లో దోపిడీ బిల్లు ఇవ్వడం ఒకటైతే రైతన్నల దగ్గర దోచుకోవడం మరొక్కటి కొందరి పెర్టిలైజర్ యజమానులకు లైసెన్సులు కూడా లేని ఫెర్టిలైజర్లు నడుపుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు ఆసిఫాబాద్ అంటేనే అక్రమ దోపిడీకి నిలియంగా మారిందండంలో సందేహం లేదంటున్న జిల్లావాసులు ఎటు చూసిన దోపిడీ ఎక్కడ చూసినా దోపిడీ నాణ్యతలను పాటించని వ్యాపారవేత్తలు వీరి వ్యాపారం సజావుగా సాగాలంటే అధికారులకు ముడుపుల ముడి లేకపోలేదన్నా ఆరోపణలు వెల్లువెత్తినా కన్నెత్తి కూడా పర్యవేక్షించని స్థానిక అధికార పనితీరు పట్ల ప్రజల అసంతృప్తి ప్రజల పైసలతో జీతాలు తీసుకుంటూ ప్రజలకు పనిచేయకుండా అక్రమ వ్యాపార దోపిడీకి వతాసు పలుకుతున్న అధికారుల పట్ల ఆందోళన చెందుతున్న ప్రజానీకం ఇప్పటికైనా దోపిడిని అరికట్టి వ్యాపారుల్లో వ్యాపారవేత్తల్లో మార్పు తీసుకొచ్చి న్యాయ ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారం కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గంజాయి మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి

రామకృష్ణాపూర్, జూలై 18(ప్రజాజ్యోతి)

గంజాయి మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలో ప్రతినెల మూడో

బుధవారం అంటి నారకోటిక్ అవేర్నెస్ డే కార్యక్రమంలో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాలక్ష్మి ఓసిపి లో గంజాయి మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన సదస్సు పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గ్రామంలో కాలనీలో ఎవరైనా గంజాయి అమ్మినా పీల్చిన తమ దృష్టికి తీసుకురావాలని గంజాయి మహమ్మారి నిర్మూలనల్లో అందరు తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో 70 మంది ఓసిపి లేబర్స్ పాల్గొన్నారు.

సభ్యత్వాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

బెల్లంపల్లి,జూలై 18(ప్రజా జ్యోతి):

గంగపుత్ర మత్స్యకార కార్మికులకు సభ్యత్వాలు కల్పించాలని కోరుతూ తాండూరు మండలం రెచ్చిన్ గ్రామానికి చెందిన మత్స్యకారులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. మత్స్యకార సంఘం అధ్యక్షుడు భామనపల్లి ఆనంద్ మాట్లాడుతూ.. 2023లో వృత్తి నైపుణ్యం పరీక్ష నిర్వహించారన్నారు. గత ప్రభుత్వం నుండి సభ్యత్వాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్

కొమరం భీమ్ (బెజ్జూర్)జూలై 18 ప్రజా జ్యోతి

కొమరం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు రైతులతో కలిసి పాల్గొన్నారు అనంతరం సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మొక్కను నాటి నీరు పోశారు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్సీ కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన కొద్ది నెలల్లోనే రైతులకు రెండులక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ విడుదల కార్యక్రమంలో భాగంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన రైతు రుణమాఫీ సంబరాల్లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి వీడియో స్కీయింగ్ సమావేశంలో ఆయన కార్యకర్తలు ఘనస్వాగతం పలుకుతూ టపాసులు కాల్చి సాధర స్వాగతం పలికారు మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ భూమి పూజ చేసారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్షద్ హుస్సేన్ నివాసంలో పలువురు ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరికయ్యారు ఇట్టి కార్యక్రమంలో బేజ్జూర్ మండల ప్రజా ప్రతినిధుల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బావులను సింగరేణికి నామినల్గా కేటాయించాలి

రామకృష్ణాపూర్, జూలై 18(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బావులను సింగరేణికి నామినల్గా కేటాయించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

అన్నారు. గురువారం బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా గురువారం ఏఐటియూసి, సిపిఐ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో గనులను వేలంలో పెట్టకుండా అక్కడి వారికే కేటాయించిందని అదేవిధంగా సింగరేణి కేటాయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని డివిజన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా చేస్తున్న కార్మిక నాయకులందరినీ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ నాయకులు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య ఆర్కేపీ సిహెచ్పి ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, ఆర్కే ఓసి ఫిట్ కార్యదర్శి రామకృష్ణ, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రెటరీ నాగేంద్ర బట్టు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేసిన రైతులు

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను కొని ఆడిన రైతులు....

ఎన్నికల ముందు హామీలలో వాగ్దానంలో రైతు భరోసా పథకం ఏకధాటిగా రుణమాఫీ చేస్తానని చెప్పింది.

చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం...

ఇచ్చోడ జూలై 18 (ప్రజా జ్యోతి):

అదిలాబాద్ జిల్లా ఇచ్చుట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇచ్చోడ మండల రైతులు నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. కాంగ్రెస్ శ్రేణులు మరియు రైతులు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమూద్ ఖాన్ ఎస్టీ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ ,కొమరం కోటేష్ ఇచ్చోడ మండల ప్రెసిడెంట్ ,కళ్లెం నారాయణ రెడ్డి ,బోత్ మైనార్టీ చైర్మన్ మొహమ్మద్ ముస్తఫా ,ఇచ్చోడ మండల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్ ,ఇచ్చోడ మండల్ మైనార్టీ చైర్మన్ రషీద్ ,షేక్ మహబూబ్ ,చౌహాన్ శేషారావు ,శంకర్ పటేల్ ,షేక్ ముస్తఫా ,మధుకర్ వినాయక ,షేక్ షబ్బీర్ అక్క పెల్లి లక్ష్మణ్ ,ఈశ్వర్ ,ప్రవీణ్ పటేల్ కోటేష్ ,లక్ష్మన్ దూదేరాం ,మిశ్రం రెడ్డి గారు విజయసిం'తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

బీఆర్ఎస్ బీజేపీలది అనైతిక బంధం

బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి ఆదిలాబాద్ నుండే నాంది

రాష్ట్ర స్థాయిలో నేతల మధ్య కుదిరిన పరస్పర ఒప్పందం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో జూలై 18, (ప్రజాజ్యోతి)

బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి జేబు సంస్థ అని, వాటి అనైతిక బం ధం బయటపడిందని, కుట్రలు, కుతంత్రాలు తేట తెల్లం అ య్యాయని కాంగ్రెస్ పార్టీ ఆది లాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ రాజ కీయ పరిణామాలతో ఈ రెండు పార్టీలు ఒక్కటి కాబోతున్నా యనే సంకేతాలు నిజమవుతు న్నాయని ఆయన పేర్కొన్నా రు. ఆదిలాబాద్‌లో

అవిశ్వాసం నెగ్గి నప్పటికీ రాబోయే అన్ని ఎ న్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్య క్తం చేశారు. మైనార్టీ నేతను గద్దె దించి మైనార్టీలకు బీజేపీ,బీ ఆ ర్ ఎస్‌లు వ్యతిరేకమని మరో సారి రుజువు చేశాయన్నారు. ఇన్నాళ్లు నమ్మి మోసపోయిన ప్రజలంతా ఇది గుర్తెరిగారని, భవిష్యత్తులో వారికి గట్టి బుద్ధి చెబుతారంటూ హితవు పలికా రు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా స మావేశంలో వారి తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ బిజెపి దోస్తీ ఆదిలాబాద్‌తో శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. బీ ఆర్ఎస్ పార్టీ విలీనానికి ఇటీ వల ఢిల్లీలో చర్చలు జరిగాయ న్నారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు మొన్న లోక్ సభ ఎన్ని కల్లో దొంగచాటుగా కలిశాయ న్నారు. ఇపుడు పట్టపగలే బరి తెగిస్తున్నా యంటూ మండిప డ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్, బిజెపి అధ్యక్షు డు కిషన్ రెడ్డితో మాట్లాడార న్నారు. అందుకే బీఆర్ఎస్ కు బిజెపి మద్దతునిచ్చిందని ఆరో పించారు. రాష్ట్రస్థాయిలో రెం డుపార్టీల బహిరంగ పొత్తుకు, జరగబోయే విలీనానికి ఆది లాబాద్ నుండే నాంది పలక బోతున్నారన్నారు. అందులో భాగంగానే బిజెపి ఎమ్మెల్యే పా యల్ శంకర్ బీఆర్ఎస్ పెట్టిన అవిశ్వాసానికి హాజరయ్యార న్నారు. ఈ రెండు పార్టీల అప వి త్ర పొత్తును ప్రజలు తిరస్కరి స్తారని జోస్యం చెప్పారు. భవి ష్యత్తులో ఆ రెండు పార్టీలు కలిసివచ్చినా ఎదుర్కొంటామ ని, ప్రజాక్షేత్రంలోనే తమ దమ్మేం దో చూపిస్తామంటూ సవాల్ విసిరారు. వచ్చే స్థానిక ఎన్నిక ల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. మైనార్టీ నేత జహీర్ రంజానీని గద్దె దింపడం ద్వారా మైనారిటీలకు తాము వ్యతిరేకమని ఆ రెండు పార్టీలు రుజువు చేశాయన్నారు. అదే పదవీని దక్కించుకోవడానికి బీజేపీ మద్దతిచ్చిందని, రాష్ట్ర స్థాయిలో దీనిపై ఒప్పందం కుది రిందని అన్నారు. ఆరు నెలల్లో జరగబోయే మున్సిపల్ ఎన్నిక ల్లో 49 వార్డులకు 40 వార్డులు గెలుచుకుని కాంగ్రెస్ జెండాను సగర్వంగా ఎగరేస్తామన్నారు. భవిష్యత్తులో ఎంఐఎంతో కలి సి నడుస్తామని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సూచనల కు అనుగుణంగా కలిసి పనిచే స్తామని స్పష్టం చేశారు. అవి శ్వాసం నేపథ్యంలో కాంగ్రెస్‌కు మద్దతిచ్చినందుకు ప్రత్యేక ధ న్యవాదాలు తెలియజేశారు.

విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరు రేవంత్‌రెడ్డి

తమ ప్రజా ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి విశ్వసనీయత, నమ్మకా నికి మారుపేరని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో ఇ చ్చిన మాటకు కట్టుబడి రూ2 లక్షల రుణమాఫీ ప్రకటించి గు రువారం లక్ష రుణమాఫీ చేశార న్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక్క రేవంత్‌రెడ్డికే సాధ్యమైంద న్నారు. ఇందుకుగాను ఆదిలా బాద్ రైతుల పక్షాన ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నా నని పేర్కొన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మా జీ మంత్రి హరీష్ రావు రోషం, పౌరుషముంటే వెంటనే రాజీనా మా చేయాలని సవాల్ విసిరా రు. ఏకకాలంలో రుణమాఫీ చేసి ప్రజల నమ్మకాన్ని గెలుచు కున్నామని తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి నిలబడడ మే కాంగ్రెస్ నైజమని పేర్కొన్నా రు. ఇది సంబరాలు జరుపుకో వాల్సిన సమయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ మీడియా స మావేశంలో డీసీసీబీ చైర్మన్ అ డ్డి భోజారెడ్డి, మైనార్టీ నేత జహీ ర్ రంజాని, పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, యూత్ కాంగ్రె స్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, లో క ప్రవీణ్ రెడ్డి, బాయిన్ వార్ గంగారెడ్డి, బండి దేవిదాస్ చా రి, భోజారెడ్డి, సుధాకర్ గౌడ్, పోరెడ్డి కిషన్, తమ్మలవార్ చందు, కందుల సుకేందర్, యాల్ల పోతా రెడ్డి, కయ్యుమ్, సురేందర్ రెడ్డి, గేడం అశోక్, జగదీష్ రెడ్డి, పోతారెడ్డి, రమే ష్, సాహెబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

బోరిగామ లో సిఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఇచ్చోడ రూరల్ జూలై 18, (ప్రజాజ్యోతి)

రైతు రుణ మాఫీ నిధులు వి డు దల చేయడం వల్ల గురువారం ఇచ్చోడ మండలం లోని పలు గ్రామాల్లో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరు పుకున్నారు. ఇచ్చోడ మండలం బోరిగామలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, నాయకు లు పాలాభిషేకం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగా ణ రైతులు రుణమాఫి కోసం ఎ దురుచూస్తున్న తరుణంలో రై తుల అప్పుల భాధలు గుర్తిం చిరుణమాఫీ ప్రకటించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీ ఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆసిఫ్ ఖాన్, కుంట ప్రవీణ్ రెడ్డి పారుఖ్, ఇట్టడి రమణారెడ్డి, ముస్కు గంగారెడ్డి రైతులు దేరే ముత్యం రెడ్డి, డొల్ల శేఖర్, గాం ధ్ల నారాయణ, కుంట మోహన్ రెడ్డి, దేరే గంగారెడ్డి, బత్తుల నర్సింగ్, తదితరులు పాల్గొ న్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనాన్ని అందించాలి

- ఆర్ సి ఓ గోపీచంద్.

నిర్మల్ జులై 18 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయాన్ని ఉమ్మడి అదిలాబాద్ ఎం జె పి ఆర్ సి ఓ గోపీచంద్ గురువారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పరిశుభ్రత,విద్యార్థుల విద్యా బోధన,విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే

కార్యాలయంలో వివిధ రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల పట్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడాన్ని అభినందించారు.విద్యార్థులు చదువులో ముందుండాలని,అలాగే గురుకుల పాఠశాల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ గోపీచంద్,ప్రిన్సిపాల్ సంతోష్,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నార్నూర్ జూలై 18(ప్రజా జ్యోతి)

రైతుల శ్రేయస్సు కొరకు ఆలోచించేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన

సందర్భంగా రైతులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్ర మంలో నాయకులు షేక్ దస్తగిరి, దాదే అలీ, జాకీరుల్లా ఖాన్, నర్సింగ్ మోరే, కరీం ఖాన్, షేక్ సత్తార్, గోవింద్, షేక్ అహ్మద్, కోర్రల మహేందర్, షేక్ హుస్సేన్, వసంత్ ఆడే, ముక్రమ్,నిజాం, గుంజ చిన్నయ, కార్తిక్,నసిర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సాహిత్య కారి అన్నా భావు సాటే గారు

నార్నూర్ జూలై 18(ప్రజా జ్యోతీ)

దేశంలోని గొప్ప సాహిత్య కారుల్లో అన్నా భావు సాటే గారు ఒకరని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నా భావు సాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ నర్సింగ్ మోరే గారు అన్నారు. సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నా భావు సాటే 55వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన సాహిత్యం రచనలతో దేశ విదేశాల్లో గుర్తింపు పొందారని అన్నారు. పేద,కార్మిక, కర్షక

వర్గాల కోసం విశేషమైన కృషి చేశారని కొనియాడారు. నేటి యువత వారి మార్గాన్ని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకుడు జ్ఞానోబా పుష్కర్, లోఖండే దేవ్ రావ్, దస్తగిరి, జాకీరుల్ల ఖాన్, కరీం ఖాన్, షేక్ అహ్మద్, షేక్ హుస్సేన్, అన్నా భావు సాటే అసోసియేషన్ మండల అధ్యక్షుడు కోర్రల మహేందర్, గాయక్వాడ్ దిగాంబర్, గోవింద్, నిజాం, రాజు బర్కుంబే, గుంజ చిన్నయ, తదితరులు పాల్గొన్నారు

కోసు పటేల్ గూడ లో రుణ మాఫీ సంబరాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర చిత్రపటానికి పాలా భిషేకం

సిరికొండ రూరల్ జూలై 18, (ప్రజాజ్యోతి):

రైతు రుణమాఫీ డబ్బులు విడు దలైన సందర్భంగా సిరికొండ మండలం లో రైతులు సంబు రాలు జరుపు కున్నారు. మం డలంలో ని కోసు పటేల్ గూడ లో ఆదివాసి గిరిజన రెట్మతులు గురువారం తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజి, దేవరి కుమ రం జంగు బాపు, మహజన్ కో రేగం వాగు, కారోబారీ కుమరం కోసేరావ్, కుమరం యాదవ్ రా వ్, పేందూర్ లింబారావ్,చం దు, జంగు, మారుతి, సూర్య బాన్, లక్ష్మణ్, కేశవరావ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నా రు.

ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

-నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి)జులై 18:
లిముదిరాజుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూచికుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే

క్యాంపు కార్యాలయంలో ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వం ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని,అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రైతుల రుణమాఫీ తీర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రములో,గురువారం రోజు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం
కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం
ఇచ్చినా హామీని నెరవేర్చడం కోసం రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధానంలో భాగంగా లక్ష రూపాయలు తీసుకున్న రైతులు కుటుంబాలలో సంతోషాన్ని చూసిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంలో. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసి చూపించాడు.రైతుల ఆనందాన్ని చూడడమే.

మా నినాదం అని తెలియజేసిన.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చినారో దాని ప్రకారం నెరవేర్చినటువంటి ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అలంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ జోగుల రవి.ఉప సర్పంచ్ పద్మా వెంకటన్న.లక్ష్మీనారాయణ రెడ్డి.కొండపేట నరసింహులు,సెల్ షాప్ మద్దిలేటి,బజారి, ఉమాపతి నాయుడు, లింగరాజు,అంజి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల భర్తీకి దరఖాస్తుల గడువు పెంపు

నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి)జులై 18:
లి నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని వైద్య ఆరోగ్యశాఖలో అవుట్సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీకై ఈ నెల 23 వరకు దరఖాస్తు గడువును పెంచడం జరిగిందని,ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

రైతన్న జీవితంలో నేడు సుదినం

-ఆగస్టు 15లోగా పూర్తి రుణమాఫీ
-త్వరలోనే ఇందిరమ్మ,ఇండ్లు రేషన్ కార్డులు
-రుణమాఫీ సంబరాలలో ఎమ్మెల్యే కూచుకుళ్ల

రైతుల జీవితంలో నేడు సుదినమని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలు పూర్తి చేయడం జరిగిందని

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన క్షీరాభిషేక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ,నల్లమల్ల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తూ లక్ష రూపాయలు రుణమున్న వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో ప్రకటించిన విధంగా ఎన్ని ఇబ్బందులు తలెత్తిన ఆగస్టు15లోగా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,పెన్షన్లు,ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం అక్రమంగా దోచుకుని ఖజానాను హాలి చేయగా నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ రైతుల సంక్షేమానికి 31 వేల ఎనిమిది వందల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు.ప్రతి రైతు గ్రామాలలో సంబరాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంట రుణమాఫీ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోకే విడుదల చేయాలి

- రుణమాఫీ సమస్యలపై వచ్చే రైతులకు ప్రతి మండలంలో ప్రత్యేక పరిష్కార విభాగాలు
- బ్యాంక్ అధికారులు రైతులతో స్నేహపూర్వకంగా మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలి
- రుణమాఫీ డబ్బులు దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు
- 100% రుణమాఫీ అమలు చేసే అధికారులకు ప్రత్యేక సన్మానం
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జులై 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థనుపటిష్టపరచడానికి, వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి, పంటరుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించి రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతుల పంట రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి రైతు అకౌంట్లో నేరుగా ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ డబ్బులు జమ చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్మాట్లాడుతూ 2018 డిసెంబర్ 12 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-12-2023 తేదీ నాటికి 2 లక్షల రూపాయల బకాయి ఉన్న పంట రుణాలకు ఆగస్టు 15లోగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు 46, 780 రైతుల కు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడించారు. ప్రభుత్వం అందించే రుణమాఫీ డబ్బులను నేరుగా లబ్ధిదారుడైన అకౌంట్ లోకి డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నేటి సాయంత్రం వరకు లక్ష రూపాయల వరకు ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. రుణమాఫీ డబ్బులు రైతుల అవసరాలకువినియోగించుకునేలా బ్యాంకర్లు సహకరించాలని సూచించారు. ఎవరైనా రైతులకు రుణమాఫీ డబ్బులు విడుదల కాకుంటే ఆ సమస్యలను రైతులు తెలుసుకునేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాలలో ప్రత్యేక రుణమాఫీ ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.బ్యాంకులకు వచ్చే రైతులను బ్యాంకర్లు విసుక్కోకుండా వారి సమస్యను సావధానంగా విని బ్యాంకుల్లో సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని లేదా మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడాలని స్నేహపూర్వకంగా రైతులకు తెలియపరచాలని కలెక్టర్ సూచించారు.సహకార, బ్యాంకింగ్ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేసి 100%

రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు తమ మండలాల పరిధిలోని కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని, రుణమాఫీ అందని రైతులు ఫిర్యాదు కేంద్రాలకు వస్తే వాటి గల కారణాలను తెలియపరచి వారి సమస్యలను 30 రోజుల్లో పరిష్కరించి వారికి రుణమాఫీ అందేలా కృషి చేయాల్సిన బాధ్యత మండల వ్యవసాయ శాఖ అధికారులపైనే ఉందని తెలిపారు. రుణమాఫీ డబ్బులు దుర్వినియోగ చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.రుణమాఫీ 100% పూర్తిచేసే మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లను గుర్తించి వారికి ప్రత్యేక సన్మానంతో పాటు అందుకు వారి కార్యాలయాలకు కావలసిన అవసరమైన సామాగ్రి,పరికరాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 15వ తేదీ నాటి వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి అవుతుందని, అప్పటివరకు రైతుల నుండి వచ్చే ఫిర్యాదుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు వెళ్లి వారి సమస్యలను మంచివాతావరణంలోపరిష్కరించుకున్నామని రైతులు చెప్పే సమాచారాన్ని సేకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లావ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధనకు కృషి

మంత్రి జూపల్లి కృష్ణారావు

లినాగర్ కర్నూల్ జులై 18(ప్రజా జ్యోతి ప్రతినిధి)
సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని ఎక్సైజ్, పర్యాటక,

సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం చిన్నంబావి మండలం వెలటూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రూ. 14.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అమ్మ ఆదర్శ పాఠశాల భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులుఉ పయోగించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చెప్పారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం వసతుల కల్పన కోసం తాగునీరు, విద్యుత్, బాలికల టాయిలెట్స్ సుందరీకరణ పనులు చేపట్టిందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో సీఎస్ఆర్ ఫండ్స్ తో అనేక పాఠశాలల్లో

మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని మంత్రి చెప్పారు. వెలటూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లో వసతుల కల్పనకు రూ. 25 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారి పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే పిల్లల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ప్రైవేటు బడి మోజును తగ్గించి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను చేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట అధికారులు రాజకీయ నాయకులు తదితరులు ఉన్నారు

జిల్లాలో రైతు రుణమాఫీని వంద శాతం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రతి గ్రామ పంచాయతి లో రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలి
లిస్టులో రైతుల పేర్లు లేని యెడల జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై18:
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ ద్వారా జమ అయ్యే ఋణం గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువార%శీ% జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరులతో కలిసి రైతు రుణమాఫీ మార్గదర్శకాల అమలుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు ఆమె తెలిపారు.మొదటి విడతలో నారాయణపేట

జిల్లాలోని 84, 684 మంది రైతులకు గాను రూ. 162 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లబ్ధి చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండ వారి రుణఖాతాలో జమ అయిన డబ్బులను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల జాబితాను ప్రదర్శించాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అదార్ కార్డు ,

భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతి లో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆమె ఆదేశించారు.30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టు లో రైతుల పేర్లు లేని యెడల జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆమె తెలిపారు.2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఆగస్టు నెలాఖరి వరకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు బ్యాంకు మేనేజర్లు ప్రస్తావించిన సమస్యలకు కలెక్టర్ పరిష్కార మార్గాలను సూచించారు.బ్యాంకులకు వచ్చే రైతుల పట్ల బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని చెప్పారు. జిల్లాలో రైతు రుణమాఫీని వంద పూర్తిచేసి రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి వరుసలో ఉంచాలని ఈ సందర్భంగా బ్యాంకర్లను కలెక్టర్ కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రైతు రుణమాఫీ అమలు ఒక పండగ వాతావరణంలో కొనసాగేలా చూడాలని,మరీ ముఖ్యంగా ఇది గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ%శీ%లోని జిల్లా అనేది బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు గుర్తుపెట్టుకోవాలని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో ఎల్ డిఎం విజయ్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్ బి ఐ,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,తెలంగాణా గ్రామీణ బ్యాంకు,కోపరేటివ్ బ్యాంకు,ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్లమ్మ కుంటను సందర్శించిన:మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ ఏర్పాటు

చేయాలనే సంకల్పంతో బుధవారం రోజున నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రను. అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అందజేయడంతో. నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులను వేలాలని హుటాహుటిన కదిలించిన మంత్రి.యంత్రాంగంతో కలిసి గురువారం రోజున మల్లమ్మ కుంటనీ సందర్శించి అధికారులతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ..రిజర్వాయర్ ఏర్పాటుతో ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలు,మరియు విధి విధానాల పైన సుదీర్ఘ ప్రణాళిక ప్రకారం రైతులు,అధికారుల సూచనలు సేకరించి,ఈ రిజర్వాయర్ ఏర్పాటు కారణంగా భూమిని కోల్పోయే బాధితులకు

నష్టపరిహారం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చూస్తామని,మరియు సంబంధిత శాఖ అధికారులు వెంటనే మల్లమ్మ కుంట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరిన మాజీ ఎమ్మెల్యే డా.ఎస్ ఏ సంపత్ కుమార్.వీరితో పాటుసంబధిత నీటిపారుదల,రెవెన్యూ. అధికారులు, రైతులు,కాంగ్రెస్ నాయకులు,కిసాన్ సెల్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల జూలై 18: గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ,సహకార శాఖ,లీడ్ బ్యాంక్ మేనేజర్ లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం)కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించెందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలో 24 వేల 398 మంది రైతులు,23 వేల 548 రైతు కుటుంబాలకు రూ.144 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందని,ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు తేదీ12 డిసెంబర్,2018 లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09-డిసెంబర్,2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడతగా ఒక లక్ష వరకు,రెండవ విడతలో మరో లక్ష వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బ్యాంకులు,సహకార శాఖ ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని అన్నారు.గ్రామ, మండల,జిల్లా స్థాయిలలో వ్యవసాయ

శాఖ బ్యాంకులతో కలిపి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఇట్టి కమిటీల ద్వారా వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు.రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు,వ్యవసాయ,సహకార శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలన్నారు. సాయంత్రం 4:00 గంటలకు అన్ని మండల కేంద్రాలలో రైతు వేదికల వద్ద రుణ మాఫీ పై గౌరవ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని 24,398 లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్,డిసిఓ ప్రసాద్ రావు,ఎల్డిఎం అయ్యపు రెడ్డి, బ్యాంకర్లు,వ్యవసాయ శాఖ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల్ ప్రజలకు అరుణాచలం తీర్థయాత్రకు ఆర్టీసీ వారి అద్భుతమైన అవకాశం

గద్వాల్ (ప్రజా జ్యోతి) జులై 18:
జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గద్వాల్ ఆర్టీసీ డిపో మేనేజర్ మంజుల ఆదేశాల మేరకు విలేజ్ బస్ ఆఫీసర్ సురేష్ అధ్యక్షతన బీచుపల్లి ఆంజనేయస్వామి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు అవగాహన కల్పిస్తూ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది ప్రతి పౌర్ణమికి తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలేశ్వరుని యొక్క గిరిప్రదక్షిణ చేయడానికి అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ ఉన్న డ్రైవర్ల చేత అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించడానికి అనుకూలంగా ఉన్న లగ్జరీ బస్సు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది.గద్వాల్ డిపో నుండి బస్సు బయలుదేరి మొదటగా కాణిపాకం వినాయకుని దర్శించుకుని తర్వాత అక్కడి నుండి వేలూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి యొక్క దర్శనం చేసుకొని అరుణాచలంకు వెళుతుంది అక్కడి నుండి గిరిప్రదక్షిణ పూర్తి చేసుకున్న తర్వాత తిరుగు ప్రయాణం

గద్వాలకు వస్తుంది. ఇందుకుగాను ఆర్టీసీ వారు పెద్దలకు 3600 టికెట్ గా పిల్లలకు 2400 ధరలు నిర్ణయించడం జరిగింది. ఎ
ర్ప్రష్ బ్యాక్ కలిగినసీట్లు టీవీ సౌకర్యం మొబైల్ ఛార్జింగ్ సౌకర్యం కల్పించబడును. మీరుదర్శనం టికెట్లు అల్పాహారం భోజనం ఎవరి ఖర్చులు వారే భరించవలెను.కావున ఆసక్తి గల ప్రజలు జోగులాంబ గద్వాల జిల్లా ఏప్రాంతం వారైనా సరే ఆన్లైన్లో మరియు ఫోన్ ద్వారా మీ యొక్క సీటు రిజర్వ్ చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విలేజ్ ఆఫీసర్ సురేష్ తెలియజేయడం జరిగినది వివరాలకు గద్వాల్ డిపో మేనేజర్ మంజుల ని సంప్రదించగలరు 9959226 290.

రైతు ఋణ మాఫీ ప్రక్రియ ఇబ్బందులకు తావు లేకుండా పూర్తి చేయాలి

* జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి బ్యూరో జూలై 18 (ప్రజాజ్యోతి): సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు మరియు బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి,వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

బాల్య స్నేహితుడికి సన్మానం

కేసముద్రం, జూలై 18(ప్రజా జ్యోతి): కేసముద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి శ్రీరంగం నాగరాజు బాల్య మిత్రుడు కళ్లెం వీరారెడ్డి కల్వల ప్రాథమిక పాఠశాలకు పదోన్నతిపై ప్రధానోపాధ్యాయుడిగా రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువారం పాఠశాల ఆవరణలో గ్రామస్తులు, ఉపాధ్యాయుల సమక్షంలో శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. పాఠశాలను ప్రైవేటుకు ధీటుగా విద్యార్థులకు స్వంత ఖర్చులతో టీ షర్టులు, టై బెల్ట్ లు అందజేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్ హెచ్. ఎం బండారు నరేందర్, గ్రామస్తులు పెరటి వెంకట్రామ్ నర్సయ్య, బొగ్గుల నాగయ్య, గండి శ్రీనివాస్, మోడెం వెంకటేశ్వర్లు, ఆకుల సుధాకర్, మెండు శేఖర్, రాజుల నాగేందర్, ఓరుగంటి శ్రీనివాస్, పొడేటి రామచంద్రు, ఎస్ కె జాఫర్, అమీర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ డిసీఓను మర్యాదపూర్వకంగా కలిసిన స్వీరోస్

పర్వతగిరి, జులై 18 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్‌కు నూతనంగా వచ్చిన డిసీఓ మరియు ప్రిన్సిపల్ అపర్ణను కలిసి స్వీరోస్ నాయకులు శాలువాతో సత్కరించి పుస్తకం బహూకరించి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తో విద్యార్థుల ప్రగతి, పాఠశాల,కళాశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించారు. రాష్ట్రస్థాయిలో పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ కు అన్ని విధాలుగా మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నామని ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, స్వీరోస్ జోనల్ కమిటీ మెంబర్ జగిలి యాకయ్య, వరంగల్ జిల్లా సెక్రటరీ గారే జయరాజ్, ఆనంద్, చందు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుపల్లి భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటాం...!

* కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు మందాటి లక్ష్మారెడ్డి

సంగెం జూలై18(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సంగెం గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టుపల్లి భాస్కర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు మందాటి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం రోజున భాస్కర్ మృతిచెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా,మాదినేని బాబురావు,దబ్బేటా సారంగపాణి,శ్రీధర్,తదితరులు ఉన్నారు.

ఎడారిని తలపిస్తున్న ఆకేరు వాగు

* అడుగంటిన భూగర్భ జలాలు
* ఎమ్మెల్యే సార్ జర పట్టించుకోండి
* కలతప్పిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

అడుగంటిన భూగర్భ జలాలు.

వర్ధన్నపేట, జులై 18 (ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఆకే రు వాగు లో గత సంవత్సరం వరదతాకిడికి తెగిపోయింది. గత ప్రభుత్వం తూతూ మంత్రంగా బస్తాలలో ఇసుకను నింపి తాత్కాలికంగా ఆనకట్ట వేశారు. చేసిన గోరంత పనికి ఎస్టిమేషన్ రికార్డు లక్షలలో చేసుకుని కొండలు తవ్వి ఎలుకను పట్టిన విధంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా వదిలేశారు.

ఎడారిని తలపిస్తున్న ఆకెరు వాగు

వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే రహదారి వర్ధన్నపేట ఇల్లంద మధ్యలో గోదావరి అందాలను తలపిస్తూ నీటి అలలతో పరవాళ్ళు తొక్కుతూ పకృతి అందాలను విరజిల్లుతూ ఆకేరు వాగు డ్యాం పైనుంచి ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఆహ్లాదపరుస్తూ చెక్ డ్యాం పై మత్తడి పోస్తూ మినీ గోదావరి లా ఉండే వాగు ఎడారిలా మారింది....

ఆకెరు వాగు అడుగంటి పోవడంతో బోరు, బావులు ఎండిపోయి రైతులు పొలాలు బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క సారి నిండి మత్తడి పోస్తే రెండు పంటలు సమృద్ధిగా పండేవి అని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న నాయకులు అటుగా చూసుకుంటూ వెళ్తున్నారు కానీ ఎవరు పట్టించుకున్న పాపాన లేరు మండలంలో ఉన్న నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే చెక్ డాం పై పునరుద్ధరణ పనులు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు....

ఎమ్మెల్యే సార్ జర పట్టించుకోండి...

కాంగ్రెస్ పార్టీలో బరువు ఎక్కువైపోయింది, విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోదామంటే ఏ లీడర్ దగ్గరికి వెళ్లాలో ఎవరికి చెప్పాలో ప్రజలు అర్థం కాని అయో మయో పరిస్థితిలో ఉన్నామని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో పట్టువిడని విక్రమార్కుడిలా సైనికుడిలా సేవలందించిన పాత క్యాడర్ కు గౌరవం దక్కడం లేదని పాత క్యాడర్ అంత నిరుత్సాహంగా ఉన్నారు. ఈ మధ్యలో కొత్తగా చేరిన లీడర్లు కార్యకర్తలు ముందుకు దూసుకుపోవడంతో. పాత క్యాడర్ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నామని గుసగుసలు వినబడుతున్నాయి. ఇటువంటి సందర్భంలో ఏ లీడర్ ను తీసుకొని ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళాలో అయో మయో పరిస్థితిలో ఉన్నామని ప్రజల గుసగుసలు వినబడుతున్నాయి.

-కలతప్పిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

ఏదైనా ప్రోగ్రాం ఉంటే తప్ప వర్ధన్నపేట క్యాంప్ ఆఫీస్ కు ఎమ్మెల్యే రావడంలేదని పలురు మేధావులు అన్నారు. నియోజకవర్గ హెడ్ కోటర్ కార్యాలయంలో ప్రజల కష్టాలను చెప్పుకోవడానికి నాయకుల దగ్గరికి వచ్చేందుకు ప్రజలకు సులువుగా ఉంటుంది. సామాన్య ప్రజలు సిటీకి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి ప్రజల కష్టాలు చెప్పుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని వారంలో ఒక్కరోజైనా వర్ధన్నపేట క్యాంప్ ఆఫీసులో ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు వర్ధన్నపేట లో ఎమ్మెల్యే ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

చిత్తశుద్ధి ఉంటే హరీష్‌రావు వెంటనే రాజీనామా చేయాలి

* మాటఇచ్చాం..నిలబెట్టుకున్నాం
* రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి
* రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం..

కేసముద్రం, జూలై 18 (ప్రజాజ్యోతి): చిత్తశుద్ధి ఉంటే హరీష్ రావు వెంటనే రాజీనామాచేయాలని ,మాటఇచ్చాం.. నిలబెట్టుకున్నామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో గురువారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేసి అనంతరం రైతులకు పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో రూ.2 లక్షలు రైతు లకు రుణ మాఫీ, తొలి విడతగా రూ .11.50 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.1 లక్ష వరకు నగదు జమ చేయడం జరిగిందని, ఈ నెలాఖరులోగా రూపాయలు రూ.లక్షన్నర వరకు మాఫీ ఆగస్టులో రూ.2 లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయుటకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసి దేశ చరిత్రలో నిలిచిపోతుందని హర్షవ్యక్తం చేశారు. రైతుల పైన ఎప్పుడు కట్టే రైతు వ్యతిరేక పార్టీ బిఆర్ ఎస్ నాయకులు హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు గతంలో చేశారని తాను అన్న మాటకు కట్టుబడి ఉన్నట్లయితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెలంగాణ గౌరవాన్ని ఆయన గౌరవాన్నినిలబెట్టుకోవాలన్నారు. రైతుల గురించి, కాంగ్రెస్ పార్టీ గురించి గానీ మాట్లాడవద్దని మాట్లాడితే తెలంగాణ ప్రజానీకానికి హరీష్ రావు క్షమాపణ చెప్పి తీరాల్సి వస్తుందని చిత్తశుద్ధి ఉంటే హరీష్ రావు తప్పకుండా రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతాంగం సంతోషంగా గర్వపడే రోజు తీసుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు గుగులోత్ దస్య నాయక్, తోట నాగన్న, చిదురాల వసంత రావు, వేముల శ్రీనివాస్ రెడ్డి, బాలు నాయక్, గుగులోత్ చిన్న వెంకన్న, అరుణ్, సమీర్, అఖిల్, యశ్వంత్, గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీసర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మా గ్రామానికి పట్టాలు ఇవ్వండి సార్. రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి నారాయణపురం గ్రామంలో రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండలఉపాధ్యక్షులు వూకంటి సారంగ రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేయడం పట్ల సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసి దేశ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో భూ సమస్య పరిష్కారం కాక రైతులం తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.ఇదే తరుణంలో మా గ్రామంలో ప్రధాన సమస్య భూ సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువ చూపి వెంటనే నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి రవీందర్, సొంటి రెడ్డివిష్ణువర్ధన్ రెడ్డి, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, సంధి సంజీవరెడ్డి, బొబ్బాల వెంకటరెడ్డి, కొయగూరి కేశవరెడ్డి, బొబ్బాల సంపత్ రెడ్డి, భూక్య రవి, ధరావత్ సుమన్, మణికంఠి సూర్యనారాయణ రెడ్డి, కరివేదుల నరసింహారెడ్డి, తుమ్మనపల్లి రత్నమాచారి, పండుల ఉప్పలయ్య, రూపి రెడ్డిసమ్మిరెడ్డి , రూపిరెడ్డి అశోక్ రెడ్డి, సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,భూక్య సోమ్లా ,బానోత్ సురేందర్, గుగులోత్ సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షల్లో వసూలు

నిందితులను పట్టుకొని అరెస్టు చేసిన పోలీసులు

భూపాలపల్లి బ్యూరో జూలై 18 (ప్రజాజ్యోతి) ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం పత్రిక సమావేశంలో తెలిపారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయం లలో సెక్యూరిటీ గార్డ్స్ మరియు స్వీపర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కాంట్రాక్టు తనకి వస్తుందని నమ్మబలికిన గుర్రం శ్రీనివాసరావు,సన్నాయిల సుభాష్,మోకిడి అశోక్ లు జిల్లాలోని నిరుద్యోగులు మరియు ఆశావాహుల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద నుండి లక్ష నుండి రెండు లక్షల వరకు మొత్తం దాదాపు 50 నుండి 60 లక్షలు వసూలు, చేసి కొన్ని రోజులు జాబు కల్పించినట్లు వారిచే డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగేసరికి వారికి అనుమానం రావడంతో గుర్రం శ్రీనివాసరావు ను నిలదీయగా కొంత మందికి డబ్బులు తిరిగి ఇచ్చాడు, మిగతా బాధితులకు చెక్కులు రాసి ఇవ్వగా శ్రీనివాసరావు అకౌంట్ లో డబ్బులు లేకపోయేసరికి డబ్బులు చెల్లించిన నిరుద్యోగులు శ్రీనివాసరావును నిలదీసి అడగగా అతడు మరియు అతని కింద పని చేసే వ్యక్తులు అందరు కలిసి భూపాల్పల్లి కలెక్టరేట్ కార్యాలయం పక్కన వారిని కొట్టి వారి వద్ద గల చెక్కును, లాక్కుని, చంపుతానని బెదిరించగా ఇట్టి విషయమై భాదితుడైన పిర్యాదిదారుడు దొంగల చందు ఘంపూర్ మండలం భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో శ్రీనివాసరావు, అతని కింద పనిచేసే సుభాష్, అశోక్ పై ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి నిందితులైన పై వారిని పట్టుకొని వారి నుండి అట్టి చెక్కును, మరియు వారి వద్ద గల ఒక కారును స్వాధీనపరచుకొని గురువారం వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ కిరణ్ కారే తెలిపారు. ఈ కేసు చేధనలో ఉత్తమ విధులు నిర్వర్తించిన డిఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, భూపాలపల్లి, సిసిఎస్ ఎస్ఐ లు ప్రసాద్, సుధాకర్, రమేష్ లను ఎస్పి కిరణ్ ఖరే అభినందించారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

* కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది.
* దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు.
* 10 సంవత్సరాల కాలంలో బి. ఆర్ .ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్కసారి నాలుగు దఫాలుగా రుణమాఫీ చేసింది.
* పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, మండలం జూలై 18 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతుల సంక్షేమం కోసం రైతులు అప్పుల బారిన పడకుండా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం సంతోషకరమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కొండూరు గ్రామంలో చెరువు అభి వృద్ధి పనులను సుమారు 8.75 లక్షల నిధులతో ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలఅభిషేకం చేసినరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం మే నెలలో వరంగల్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రచార సభలో తెలిపిన విధంగా రైతన్నలకు ఒకేదఫా రెండు లక్షల రుణ మాఫీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇబ్బందులు ఉన్న ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణమాఫీ చేయాలనే సంకల్పంతో నేడు లక్ష లోపు రుణాలున్న రైతన్నలకు రుణ మాఫీ చేయడం జరుగుతున్నదని తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుసంపన్నంగా అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. రైతన్నలను అప్పుల ఊబి నుండి బయటికి లాగానే సంకల్పంతోనే సమస్యలున్న రుణమాఫీ చేయడం సంతోషకరమని ఆమె అన్నారు ప్రతి రైతు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపా లాని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో రేవంత్ రెడ్డి సీఎం చిత్రపటానికి రైతులు ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఇటీవల మరణించిన కాంగ్రెస్ లీడర్ దశదినకర్మలు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మకం..

* ఆనందోత్సవంలో తెలంగాణ రైతన్నలు..!
* రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిలి ప్రభాకర్

సంగెం,గీసుగొండ (ప్రజాజ్యోతి): రైతుల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, మాట తప్పని మడమతి ప్పనిఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ పార్టీ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రెండు లక్ష ల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు అమలు చేశారని తెలంగాణ రైతన్నాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ ఒక లక్ష రుణమాఫీ కూడా పూర్తి చేయ లేకపోయారని దేశ చరిత్రలో తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీపై తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని,ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చేయలేరని ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారని అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోని యా గాంధీ తెలంగాణ ఇచ్చింది ఈనాడు కాంగ్రెస్ పార్టీ రుణ మాఫీ చేసిందని అన్నారు.అదేవిధంగా హరీ ష్‌రావు రాజీనామా చేయాలని,ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి రేవంత్ కట్టుబడి రుణమాఫీ చేశారని హరీష్ రావు అన్న మా టకు రాజీనామా చేయాలని లేకుంటే ఈ రైతాంగం నిన్ను చీకొ డతారని రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వరని అన్నారు.

దళిత గిరిజనుల సంక్షేమం అభివృద్ధి రక్షణలపై అసెంబ్లీలో చర్చించాలి..!

* డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

వరంగల్,జూలై18(ప్రజాజ్యోతి): దళిత గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి రక్షణల పై అసెంబ్లీలో చర్చించాలని,అంబేద్కర్ ఆభయహస్తం పథకాన్ని వెంటనె అమలు చెసి ఎన్నికల హామిని నిలబెట్టుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.గురువారం రోజున శంకర్ మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిపెస్టొలో హామి ఇచ్చారని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చెస్తామన్నా హామీ హామీగానే మిగిలిపొయిందన్నారు.అంబేద్కర్ ఆభయ హస్తం పథకానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులుగా పయ్యావుల నర్సింహారావు

మంగపేట మండలం జులై 18 ప్రజాజ్యోతి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మంగపేట మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులగా మండలంలోని రాజుపేట గ్రామానికి చెందినపయ్యావుల నర్సింహారావును నియమించించినట్లు మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చెలం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం పయ్యావుల నర్సింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రం లోని రైతులకు పెద్దన్న వ్యవహరిస్తున్నారని రైతును రాజు చేసే వరకు నిరంతరం పోరాడుతున్నాడని నన్ను నమ్మి అప్పగించిన భాద్యతలను ఎల్లవేళలా పూర్తిచేసి మండలంలోని ప్రజలతో మమేకమై కలిసి పనిచేస్తానని నాకు ఈ భాధ్యతలు అప్పగించిన మంత్రి గారికి ఋణపడి ఉంటానని తెలిపారు.

ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి జులై 18 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గురువారం

బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి సాయిలు, మల్లెపాక వెంకన్న, చింతకుంట్ల మనోజ్, తడకమల్ల రవికుమార్, ఆంగోతు నరేష్, యాకు నాయక్, గోపగాని శ్రీనివాస్, వెంకటేష్, సాయి కిరణ్, మల్లేష్, శ్యామ్, మనోజ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

(ప్రజా జ్యోతి): తిప్పర్తి

తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సందర్శించారు. ఆరోగ్య కేంద్రం పనితీరును అడిగి తెలుసుకున్నారు

రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉండి ప్రజలకు తగు సలాలు సూచనలు ఇవ్వాలన్నారు. ఇటీవల పత్రికలో వచ్చిన విధులు సక్రమంగా పని చేయకపోవడం నిధులు దుర్వినియోగం ఆయని పత్రికలో వచ్చిన సందర్భంగా వివరణ కోరగా విచారణ చేస్తున్నట్లు డిఎంహెచ్వో కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కర్విరాల ప్రాథమిక పాఠశాలలో బ్యాగుల పంపిణీ

తుంగతుర్తి జులై 18 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం ప్రాథమిక ,ఉన్నత పాఠశాల ,అంగన్వాడి

కేంద్రాలలోని విద్యార్థులకు అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కూతురు పాదూరి కరుణ గురువారం చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కర్విరాల కొత్తగూడెం పోరాటాలకు పురిటి గడ్డ అని అన్నారు. మల్లు స్వరాజ్యం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలని ఉన్నారు. ఆమె జీవితం పేద ప్రజలకు అంకితం చేసిందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మల్లు కపోతం రెడ్డి, భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,దాచేపల్లి సింగారెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాటి సుధీర్ రెడ్డి ,ఉపాధ్యాయులు వెంకట మల్లు ,ఫర్వీన ,హర్షవర్ధిని ,అంగన్వాడి టీచర్లు లక్ష్మీబాయి, శారద, ఆయాలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శారాజిపేటలో రైతుల సంబరాలు.

ఆలేరు, జూలై 18(ప్రజాజ్యోతి):

ఎమ్మెల్యే ఎన్నికలలో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆలేరు మండలం శారాజుపేట గ్రామంలో గురువారం రైతులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ కు తెలుసు

- రైతు రుణమాఫీ చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి జూలై 18 (ప్రజా జ్యోతి)

చెప్పిందే చేస్తాం.. చేయగలిగిందే కాంగ్రెస్ పార్టీ చేస్తుందని, నిరూపిస్తూ నాడు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం నేడు రైతు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు ఆనాడు విముక్తి కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.తెలంగాణను ఒక ప్రత్యేక రాష్ట్రం చేసిందీ అదే పార్టీ అని నొక్కిచెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. చెప్పింది చేస్తామనే కమిట్‌మెంట్ కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. తెలంగాణలో తొమ్మిదేళ్ళుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప అమలులో ఆ చిత్తశుద్ధి లేదని వేలెత్తి చూపారు.తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసమే రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రజలు వారి జీవితాలు బాగుపడతాయని అనుకున్నారని, కానీ కేసీఆర్ పాలనతో ఆ పదేళ్ళ కాలం వృథా అయిందన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండి మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్నదని, కానీ కేసీఆర్ తన తొమ్మిదేళ్ళ పాలనలో ఈ రాష్ట్రాన్ని దివాలా దిశగా నడిపించారని, అవినీతిలో కూరుకుపోయేలా చేశారని విమర్శించారు. 2022 డిసెంబర్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ పై తీసుకున్న నిర్ణయం మేరకు ఆగస్టు 15 లోపు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేయడం చారిత్రాత్మకం అన్నారు. ఎన్ని ఆర్థిక అవాంతరాలు వచ్చినా అన్నింటిని అధిగమించి రైతులకు రుణమాఫీ చేయడంతో రైతన్నల కుటుంబాల్లో ఆనందం వెల్లువేరిసిందన్నారు. రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట ఇస్తే తప్పడం నిరూపించారన్నారు.

మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

తుంగతుర్తి జులై 18 (ప్రజాజ్యోతి)

మోసపూరితపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలు అమలు చేయడం లేదని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఎద్దేవ చేశారు. గురువారం తుంగతుర్తి

నియోజకవర్గ కేంద్రంలోని పెన్షనర్ల భవనంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..వర్షాకాలం మొదలైన రైతులకు పెట్టుబడి సాయం కొరకు ఇప్పటివరకు రైతు బంధు అందించలేదని ఎద్దేవ చేశారు.ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రేషన్ కార్డును కుటుంబంగా పరిగణించి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనన్నారు. పాసుబుక్ ఆధారంగా రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెసిఆర్ రేషన్ కార్డులు ఇవ్వలేదనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు నిబంధన పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఇప్పటివరకు ఎందుకు ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసిన పాపాన పోలేదనీ, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాలను పొందలేకపోతున్నరన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడుతుందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి, కడియం రామచంద్రయ్య, చల్లా శ్రీలత రెడ్డి, ఓర్స్ వేలంగి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, సలిగంటి వీరేంద్ర, అసెంబ్లీ కన్వీనర్ కాపా రవి, కర్ణాటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమరణ దీక్షకైనా సిద్ధం భూ బాధితులు

- పేదల ఉసురు ఊరికే పోదు... అఖిలపక్షం నేతలు
- పోలీస్ బెటాలియన్ కు మా భూములు ఇవ్వం... పేదలు
- 70 ఏళ్ల పేదల కష్టార్జితాన్ని లాక్కుంటారా... అఖిలపక్షం ఆరోపణ

సంస్థాన్ నారాయణపురం, జూలై 18, (ప్రజాజ్యోతి) :

పోలీస్ బెటాలియన్ కు మా భూములు కేటాయిస్తే ఆమరణ దీక్ష కైనా సిద్ధపడతాం తప్ప మా భూములు వదిలిపెట్టమని 255 సర్వేనెంబర్ భూ భాదితులు స్పష్టం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని 255 సర్వే నెంబరు భూములను ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయబోయే పోలీస్ బెటాలియన్ కు ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు. అందుకు కావలసిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తహసిల్ కార్యాలయం నుంచి 255 సర్వేనెంబర్ భూమి వివరాలను సేకరించారు. ఈ విషయం తెలుసుకున్న144 ఎకరాలలో ఉన్న 130 కుటుంబాల కు చెందిన భూ భాధితులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెండగె , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు భూ బాధితులు ధర్నాకు దిగారు. ఈ ధర్నాకు సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ పార్టీలు మద్దతుగా నిలిచాయి. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ 255 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిని నమ్ముకొని, రాళ్లు రప్పలు తీసివేసి చదును చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. గత 70 ఏళ్లుగా ఈ భూమికి పేదలు చేసిన సేవలకు ఎవరు వెలకట్టలేరని అన్నారు. గతంలో పటేల్, పట్వారి లు కొందరికి పట్టాలు అందజేశారని, మరికొందరికి పట్టాలు ఇవ్వలేదన్నారు. తర్వాతే ప్రభుత్వాలు మరికొందరికి పట్టాలి ఇచ్చారని తెలిపారు. మరో 70 మంది పేదలు పట్టాల కోసం కలెక్టర్, మండల తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారని తెలిపారు. కొందరు అధికారులు బాధితుల నుంచి డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అధికారుల మూలంగా పేదలకు భూములు దక్కకుండా అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. అధికారులు సక్రమంగా పనిచేస్తే పేదలకు ఏనాడో భూ పట్టాలు లభించే వని విమర్శించారు. నేడు పేదలు సాగు చేసుకుంటున్నా భూములను ప్రభుత్వం పోలీస్ బెటాలియన్ కు కేటాయించడం అన్యాయం అన్నారు. పోలీస్ బెటాలియన్ కు ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ రాచకొండలో ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయని, వాటిని పోలీస్ బెటాలియన్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదల జీవనాధారాన్ని లాక్కోవడం సరి అయింది కాదని సూచించారు. పేదలకు భూములు పంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు పేదలు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా భూములను లాక్కోవాలని చూడడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని ఇతర ప్రాంతాలలో బెటాలియన్ కు భూములు కేటాయించాలని సూచించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా పోలీస్ బెటాలియన్ ను ఇతర ప్రాంతాలకు మార్చాలని కోరారు. లేదంటే పేదల తో పాటు అఖిలపక్ష రాజకీయ పార్టీలు కూడా ఈ భూ పోరాటంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం తహసిల్దార్ ఎం. కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు కురిమిద్దె శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, భూ బాధితుడు సిపిఐ పట్టణ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సిపిఎం జిల్లా నాయకుడు గుంటూరు శ్రీనివాస చారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, పట్టణ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య, భూ బాధితులు మేఘావత్ నరసింహ నాయక్, చిలివేరు పెంటయ్య, చిలువేరు నరసింహ, బొడ్డుపల్లి గాలయ్య, బొమ్మ గోని రమేష్, చిలువేరు నారాయణ, ఉబ్బు రాములు, ఉబ్బు ఎల్లయ్య, నేనావత్ లక్ష్మణ్ నాయక్, ఎడ్ల సత్తయ్య, చిలువేరు ముత్యాలు, చిలువేరు జంగయ్య, రవి నాయక్, పులమోనీ బిక్షపతి, చిలువేరు కృష్ణయ్య, చెలివేరు రాములు, చిలువేరు జంగమ్మ, బొడ్డుపల్లి బిక్షమయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.ఇ

మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం

తుంగతుర్తి జులై 18 (ప్రజాజ్యోతి)

మాదకద్రవ్యాల వాడకంతో యువత జీవితాలు నాశనమవుతున్నాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటు వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండలాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలని తుంగతుర్తి సి ఐ శ్రీను నాయక్ అన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ ఐ ఏడుకొండలు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ శ్రీను నాయక్ హాజరై మాట్లాడుతూ...యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు.యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత విజయాలను చేరుకొని తల్లిదండ్రులకు మంచి పెరు తీసుకరవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈ దశాబ్దపు అతిపెద్ద వేడుక రైతన్నలకు రుణమాఫీ పండగ

చింతకుంట్ల సుదర్శన్ రెడ్డి

(ప్రజా జ్యోతి) :తిప్పర్తి

దేశ చరిత్రలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన విధంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాటతో రెండు

లక్షల రుణమాఫీ మొదలుపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు తిప్పర్తి మండలంలోని శిలార్మీ గూడెంలో రైతులతో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట సుదర్శన్ రెడ్డి పాలాభిషేకం చేశారు అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు రెండు లక్షల ఏకకాలంలో రైతు రుణమాఫీ దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా చేయడం రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉందో ఇదే నిదర్శనం అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండి సంజీవ. లొడంగి వెంకన్న
బొబ్బలి జనార్ధన్. గుండాల పద్మమ్మ. రాయి నాగరాజ్ . చెదురుపల్లిశ్రీను. కృష్ణ. కట్ట గోవర్ధన్ రెడ్డి. లింగస్వామ

ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో .వెంకటేశ్వర్ రెడ్డి

ప్రజాపాలనలొ ప్రతి ఒక్క లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు
మండల ప్రజా పరిషత్ కార్యాలయం తిప్పర్తి లో ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయనున్నదని. ఈ సేవ కేంద్రం నందు రాష్ట్ర

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో రూ 500 గ్యాస్ పథకం మరియు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు కాని వారు దరఖాస్తు స్వీకరించి వాటిని ప్రజాపాలన సేవ కేంద్రంలో వైబ్సైట్ నందు సరిచేయడం జరుగుతుందని అన్నారు ఇప్పటివరకు 794 దరఖాస్తులు స్వీకరించినట్లు 523 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని అన్నారు 162 దరఖాస్తులు ప్రజాపాలన వైట్ సెటు నందు నాట్ అప్లైడ్ గా చూపబడుచున్నవి దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వం వైఫ్ చెట్టు నందు ఎడిట్ ఆప్షన్ ఇచ్చినప్పుడు సరిచేయబడునని తెలిపారు మండలం పరిధిలోనే గ్రామాల్లో ఇక ఎవరికైనా 500 కు గ్యాస్ పథకం మరియు 200 యూనిట్ల వరకు ఉచిత పథకం విద్యుత్ అమలు కాని వారు ఉంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయం తిప్పర్తి ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు

రైతులకు సంక్షేమ పథకాలు అందించాలి.

సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్.

ఆలేరు, జూలై 18(ప్రజాజ్యోతి):

రైతులకు సంక్షేమ పథకాలను అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చెక్క వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు రుణమాఫీ చేయడం సంతోషంగా ఉందని, రుణమాఫీలో ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు గందరగోళానికి దారితీస్తున్నదని అన్నారు. రైతులకు రైతు భరోసా కల్పించి, రైతు బీమా పథకాన్ని తీసుకురావాలని, వడ్డీ లేని రుణాలను ఇవ్వాలని, రైతులకు కాంప్లెక్స్ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి విత్తనాల అమ్ముతున్న కంపెనీలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చౌడబోయిన పరశురాములు, బొడ్డు ఆంజనేయులు, వీరయ్య, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మాందాపూర్‌లో ఈత చెట్లు నాటిన ఎక్సైజ్ సీఐ

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) జూలై 18. బిబిపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో అబ్కారీ సీఐ మధుసూదన్ రావు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ గ్రామ గౌడ కులస్తులతో కలిసి 300 ఈత మొక్కలు నాటారు ఈ సందర్భంగా అబ్కారీ సిఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ మాందాపూర్ గ్రామంలో లో 300 ఇస్సానగర్ గ్రామంలో 300 ఈత చెట్లు నాటడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని గీతవృత్తిని మరింత అభివృద్ధి చేసేందుకే ఈత గ్రామ గ్రామాన ఈత చెట్లు నాటించే కార్యక్రమం చేపట్టిందన్నారు కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు నారాగౌడ్, కిష్టా గౌడ్ వెంకట్ స్వామి గౌడ్ నర్సాగౌడ్ శ్రీనివాస్ గౌడ్,వెంకట్ గౌడ్, దయానంద్ గౌడ్, సాయి కుమార్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులు తిరుపతి రెడ్డి, పెద్ద రాజిరెడ్డి, రాకేష్ రెడ్డి, రంగు శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి,స్వామీ,అబ్కారీ సిబ్బంది జీవన్,శ్రీనివాస్,స్వాతి, అపూర్వ, పావని తదితరులు పాల్గొన్నారు

రైతు రుణమాఫీ నిధుల విడుదల

కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

జుక్కల్ ఆర్పి ప్రజా జ్యోతి జూలై 18 డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రైతులతో కలిసి పాల్గొన్నారు.ఎమ్మెల్యే కి రైతులు,గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు..ఈరోజు సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.. ఈ ప్రసంగాన్ని రైతులు అందరూ కలిసి వీక్షించేందుకు రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సింగ్ అనుసంధానాన్ని ప్రారంభించారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో 2 లక్షలు రుణమాఫీ చేయడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించదగ్గ అంశమని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పడానికి ఇంతకు మించిన నిదర్శనం ఏముంటుందని అన్నారు.రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు సంఘర్షణ సభలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు రైతులందరూ బ్యాంకులకు వెళ్లి రెండు లక్షల రూపాయల వరకు రుణాలు తీసుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని రైతు రుణాలు మాఫీ చేస్తుందని భరోసా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని అన్నారు. గురువారం సాయంత్రం వరకు లక్ష లోపు రుణాలున్న 11.50 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా నగదు జమ చేయబోతుందని, ఆగష్టు 15 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తుందని చెప్పారు.ఇది రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు సగర్వంగా సంబురం చేసుకోవాల్సిన సందర్భం అని అన్నారు. రైతన్నల రుణమాఫీ సంబురాలతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నదని, అన్నదాతలు ఆనందోత్సాహాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు.

శ్రీ జగదంబ సేవాలాల్ మందిరం 8 వ వార్షికోత్సవం

బోధన్,జూలై 18 (ప్రజా జ్యోతి) : బోధన్ మండలం ఊటుపల్లి గ్రామంలో గల శ్రీ జగదాంబ సేవాలాల్ మందిరం 8వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ వసంత్ దంపతులు మంగురాం నాయక్ దంపతులు బి వసంత్ దంపతులు దేవి నాగేష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రత్నావత్ లింగం,ప్రధాన కార్యదర్శి జెపి బాబు,డివి మధుకర్, నరేందర్ డివి.సంతోష్,డివి. ప్రభాకర్ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

బోధన్, జూలై 18 (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో 60 మంది లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులకు ఒక్కొక్క లబ్ధిదారులకు 1, 00116 రూపాయల చెప్పులను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా గురువారం రైతులకు రైతు రుణమాఫీ మొదటి విడతగా ఒక లక్ష రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గన్వాల్ సింగ్,ఎంపీడీవో శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్,రామ్మోహన్ రావు,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్,ఎల్లయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను వెంటనే ఇప్పించాలి

బోధన్,జూలై 18 (ప్రజా జ్యోతి) : గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కు రావలసిన ఎనిమిది నెల ల బకాయి వేతనాలను వెంటనే మంజూరు చేయాలంటూ ఎడపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గురువారం నాడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. గత ఎనిమిది నెలలుగా వేతనాలు రాకపోయేసరికి పాము అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గోడు వినిపించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల బకాయిలను వెంటనే మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,తాజా మాజీ సర్పంచులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ పగడ్బందీగా రుణమాఫీ చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 18. అర్హులైన రైతులందరికీ పగడ్బందీగా రుణమాఫీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకర్లు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రైతు రుణమాఫీ పై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కుటుంబం యూనిట్ గా తీసుకోని 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు పంటరుణాలు తీసుకున్న రైతులకు 3 విడుతల్లో గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడానికి చర్యలు చేపట్టిందని అన్నారు. మొదటి విడుతలో గురువారం 1 లక్షా మరియు ఆలోపు పంటరుణాలు మాఫీ చేసేందుకు బ్యాంకులకు మరియు వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, మొదటి విడతగా జిల్లాలో 49541 మంది రైతులకు 235 కోట్ల 61 లక్షల రూపాయల రుణమాఫీ వర్తిస్తున్నందున ప్రతి బ్యాంకులో రుణమాఫీకి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించుకొని ఎలాంటి సమస్య తలెత్తకుండా సంభంధిత రైతులకు మాఫీ అయ్యేలా పగడబందిగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట రుణాలకు మాత్రమే మాఫీ చేయాలని ఇతర రుణాలకు వర్తింపచేయరాదని బ్యాంకర్లను ఆదేశించారు. అర్హత ఉన్నవారికి ఎవరికైనా పంట రుణాల మాఫీ జరగకుంటే జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 9966649838 నెంబర్ ను సంప్రదించాలని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎల్డిఎం రవికాంత్ మరియు అన్ని శాఖల బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డిల చిత్ర పటానికి పాలాభిషేకం

బోధన్,జూలై 18 (ప్రజా జ్యోతి) : బోధన్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,రైతులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ మంత్రివర్యులు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు టప్పా సాయిలు మాట్లాడుతూ రైతులను విముక్తి చేయడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు గురువారం మొదటి విడతలో భాగంగా 1 లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు గురువారం రుణమాఫీ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేరుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖరేగాం అశోక్ రెడ్డి ఖాదర్ పాషా, అహమద్,భాస్కర్ రెడ్డి,బల్లెపు నరసయ్య, జమీల్,ఇస్మాయిల్,జట్పాట్ పోశెట్టి, దస్తగిరి, పిట్ల గంగాధర్, గోత్రాల సాయిలు, సుధాకర్ శ్యామ్, నారాయణ, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌కు ఘన నివాళులు

బోధన్,జూలై 18 (ప్రజా జ్యోతి) : బోధన్ పట్టణంలోని సిపిఐ ఎంఎల్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మృతికి చింతిస్తూ ఒక నిమిషం మౌనం పాటించారు.ఈ సందర్భంగా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర మంగళ, బుధవారం రెండు రోజులు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరై ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రైలు కింద పడి దుర్మరణం చెందారని, ఆయన మరణం పార్టీకి ఎంతో తీరని లోటని ఆయన గత 40 సంవత్సరాలకు పైగా రైతు కూలీ సంఘం, పార్టీలో పనిచేస్తూ అంచలంచలుగా రాష్ట్ర జాతీయ స్థాయి వరకు ఎదిగారని ఆయన చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం పని చేయడమే మనం ఆయనకు అర్పించే ఘన నివాళులని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు,ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, అరుణ,గంగామణి,లక్ష్మి పీ డీ ఎస్ యూ జిల్లా నాయకులు బి.చందు,ఐ యఫ్ టి యు నాయకులు బి.రాజు,శంకర్,నాగేశ్వర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'రుణమాఫీ' రైతు చేతికి అందాలి

– బ్యాంకర్లకు కలెక్టర్ స్పష్టీకరణ

నిజామాబాద్, జూలై 18 ప్రజా జ్యోతి (బ్యూరో) : రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు నేరుగా సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రుణమాఫీ పథకం కింద మొదటగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని, దీని వల్ల జిల్లాలో 44469 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని కలెక్టర్ తెలిపారు. మరో పక్షం రోజులలో లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ నిధులను అందజేయనుందని అన్నారు. రుణమాఫీ కింద ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులను నేరుగా రైతుల విత్ డ్రా చేసుకునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ నిధులను పాత బకాయిలు, ఇతర రుణాల కింద మినహాయించుకోకూడదని, ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల అధికారులకు తెలియజేయాలని సూచించారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంకేత్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

మీసేవ ఎంపికలు దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

– విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు

బోధన్,జూలై 18 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ద్వారా గ్రామాలలో మీసేవ కేంద్రాలను ఎంపిక చేసేటప్పుడు దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని వీహెచ్ పి ఎస్ జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామాలను 40 రకాల సేవలను అందుబాటులోకి రామ సంఘాల ద్వారా మీసేవ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని అన్నారు. మీసేవ కేంద్రాలు నిర్వహించడానికి స్త్రీ నిధి నుండి 2.5 లక్షల రుణం ప్రభుత్వమే ఇవ్వనున్నదని పేర్కొన్నారు. మీసేవ కేంద్రాల ఎంపికలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఎంపీడీవోలకు,డిఆర్డిఓ అధికారులను కోరారు. ఉపాధి లేక రివంగులు అనేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టు లాడుతున్నారని అన్నారు. దివ్యాంగులు తమ,తమ మండల అధికారులకు వినతి పత్రాలు అందించాలని ఆమె కోరారు

మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

– విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి
– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్,జూలై 18 ప్రజా జ్యోతి (బ్యూరో) : మండల ప్రత్యేక అధికారులు, నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, హాస్టళ్లలో విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, మధ్యాహ్న భోజనం తయారు చేసే వారికి కూడా హెల్త్ చెక్ అప్ చేయించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులు ఒకరినుండి మరొకరికి సంక్రమించకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా యూనిట్లు గ్రౌండింగ్ అవుతున్నాయా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎంపిడిఓలు, మండల అధికారులతో పాటు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో వారానికోసారి సమావేశమై మండలాల్లోని అన్ని గ్రామాలలో పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించి రెండు రోజుల్లోపు నివేదికలు అందించాలని గడువు విధించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. చెరువులు, కాలువ గట్లపైనే కాకుండా ఇతర అనుకూల ప్రదేశాలను గుర్తిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలను సందర్శించి, ఎక్కడైనా లోటుపాట్లు నెలకొని ఉంటే, వాటిని సరిచేయాలని, అవసరమైన చోట మొక్కలు నాటించాలన్నారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్ కు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ చేపడితే, గ్రామ పంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండుమూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఊర పండగ సంబరాలు

సిరికొండ జూలై 18 ప్రజాజ్యోతి ప్రతినిధి మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం ఊర పండుగను ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మామిడి రాములు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇప్పటివరకు రాతి విగ్రహాలు ఏర్పాటు చేయకుండా కట్టె విగ్రహాలతోనే ఊర పోచమ్మలు తదితర విగ్రహాలను ఏర్పాటు చేశారని ఇప్పుడు రాతి విగ్రహాలతో అంగరంగ వైభోగంగా ఊర పండుగను నిర్వహించినట్లు తెలిపారు గ్రామంలో ప్రజలు మూగజీవాలు పెంపుడు జంతువులు సాధు జంతువులు సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని వుర పండుగలు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు బోనాలు సమర్పించుకున్నారు గ్రామ ప్రజలు యువకులు మహిళలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

ఎడపల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) : ఎడపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఎడ్డపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి గా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ మొదటి విడత లో భాగంగా రైతులు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ రజిత ఎల్లయ్య యాదవ్,ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, ప్రమీల బంజ కామప్ప, రాజకుమార్, మచ్చారి గంగాధర్, రత్నాకర్ రెడ్డి, నవీన్, బుడ్డ పోశెట్టి, శివ, రాంప్రసాదరావు, సరిదాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేత

టెక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): ముదిరాజులను బిసి(డి) గ్రూపు నుండి బీసీ(ఏ) గ్రూపుగా మార్చాలని టేక్మాల్ మండల తహసిల్దార్ కృష్ణకు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కే.మాణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భవాని అంజయ్య వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపెంటయ్య,బాగయ్య,నర్సింలు,ఈశ్వరయ్య అంజయ్య, గోపాల్,రాములు,నర్సింలు,శ్రీశైలంతదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

మెదక్ ప్రజాజ్యోతి : జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ .రాహుల్ రాజ్ ని గురువారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయము, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నేరాల నియంత్రణ జరిగేలా సమిష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా అన్నారు. ఇరువురు అధికారులు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నారు.

మండలంలోని 1806 మంది రైతులకు 1,00,000 లోపు రుణమాఫీ

జహీరాబాద్, జులై 18(ప్రజాజ్యోతిన్యూస్) రైతు నేస్తం రైతు రుణమాఫీ 2024 రెండు లక్షల లోపు రుణమాఫీలో భాగంగా మొదటి విడతగా ఒక లక్ష లోపు రుణాలు కలిగిన రైతుల యొక్క రుణమాఫీ (నిధుల విడుదల) కార్యక్రమం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేత గురువారం బర్దిపూర్ రైతు వేదికలో పాల్గొనడం జరిగింది. రైతులకు సందేశం మరియు రైతులతో ముఖాముఖి చర్చలు వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా జరుపబడింది.మండలం లోని 1806 మంది రైతులకు 1,00,000 లోపు రుణమాఫీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల ప్రత్యేక అధికారి ఐనెస్ మరియు మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, మండల తాసిల్దార్ సంజీవరావు, మరియు మాజీ ప్రజాప్రతినిధులు హనుమంతరావు పాటిల్, మల్లన్న పాటిల్, హఫీజ్, వేణుగోపాల్ రెడ్డి, మారుతి రావు పటేల్, సంగ్రామ్ పాటిల్, సృజన్ పటేల్, నరేష్, పిఎసిఎస్ చైర్మన్ గౌస్ ఉద్దీన్, మహేందర్ మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి కథనానికి స్పందన

నర్సాపూర్ జులై 18 (ప్రజాజ్యోతి) లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ కొన్ని నెలలుగా పనిచేయాక నిరుపయోగంగా మారాయి అని గురువారం ప్రజాజ్యోతిలో వచ్చిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి తిరిగి పునర్ ప్రారంభించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ రూల్స్ నియంత్రణ పాటించడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు లేవని, వాహనదారుల సంక్షేమానికి పోలీసు వ్యవస్థ మరింత కృషి చేయాలని కోరుతున్నారు.

6 గ్యారంటీలను ఆగస్టు15లోగా అమలుచేయాలి

చిన్నకోడూర్, జులై 18 (ప్రజా జ్యోతి): మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలని ఏదైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు రైతు రుణమాఫీ ఆగస్టు 15 లో చేస్తే రాజీనామా చేస్తానని హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫేక్ వీడియోలు తయారుచేసిమాజీమంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలుమానుకోవాలి ఆగస్టు 15లోగా 6గ్యారంటీలు అమలు చేసి చూపించాలి. అదేవిధంగా ఏదైతే రైతు భరోసా సంవత్సరనికి 15000 ఎకరానికి ఇస్తానని మాట ఇచ్చారో వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రైతులకు వ్యవసాయం పొలాల వద్ద 24 గంటలు కరెంటు అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు రుణమాఫీ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రైతు రుణమాఫీ పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతు 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతుకు 2 లక్షల రుణ మాఫీ చేయకపోతే బి. ఆర్.ఎస్ పార్టీ పక్షాన రైతులకు అండగా నిలిచి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకార్యక్రమాలుచేపడతామన్నారు.

రైతు భాంధవుడు సిఎం రేవంత్‌రెడ్డి

- మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్
- చిత్ర పటానికి పాలాభిషేకం
- టపాసులు కాల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

కొల్చారం ప్రజాజ్యోతి: రైతుల పక్షపాతి రైతు బాంధవుడు కష్టజీవుల కష్టం తెలిసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు.గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతు రుణమాఫీ విషయమై వరంగల్ నిండు సభలో ఎన్నికల్లో హామీలో భాగంగా రాహుల్ గాంధీ రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో అమలు చేస్తామని చెప్పి మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి తక్కువ ఆరు మాసాలలో రైతు రుణమాఫీ కావడం పట్ల మండల కేంద్రం కొల్చారం లో సి ఎం చిత్ర పటానికి పాలాభిషేఖం చేశారు.టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ దేశం లో లేనివిధంగా రైతుల పట్ల సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని 6 గ్యారంటీల్లో ఒకటైన రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగానే ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ కి సంబంధించి లక్ష రూపాయల రుణమాఫీ రైతు ఖాతాలో జమ కావడం మొదలైందన్నారు.15 రోజులలో లక్ష న్నర రూపాయల ఆగస్టు15 లోగా 2 లక్షలు రుణమాఫీ, పూర్తవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి మరేల్లి అనిల్ కాంగ్రెస్ నాయకులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిసిఎస్ చైర్మన్ నాగయ్య. మాజీ సర్పంచు గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) మన్నె శ్రీనివాస్. నాగరాణి నర్సింలు, మాధవి శ్రీశైలంమాజీ ఎంపీటీసీ నారాయణ. కాంగ్రెస్ నాయకులు దర్జీ రాజు. ఆళ్లగడ్డనరసింహులు,ప్రశాంత్,సత్యనారాయణ,తుక్కాపూర్ రాములు పీఎస్ పల్లి సత్యనారాయణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీల మాయ మాటలు నమ్మొద్దు

- స్థానిక ఎన్నికల్లో భాజపా సత్తా చాటాలి
- ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

మెదక్ ప్రజాజ్యోతి : కాంగ్రెస్ టిఆర్ఎస్ ఆ రెండు పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కమలం శ్రేణులకు పిలుపునిచ్చారు.జిల్లా బిజెపి కార్యాలయంలో మెదక్ బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరై జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మొన్న మే లో జరిగిన ఎంపీ ఎన్నికలో కార్యకర్తల పట్టుదల కృషి వల్ల మెదక్ ఎంపీ సీటును గెలవడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్టీని బలోపేతం చేయడానికి రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి అదేవిధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.. అలాగే మెదక్ జిల్లాకు అభివృద్ధికి బిజెపి అవసరం ఎంతో ఉందంటూ ప్రతి ఒక్క కార్యకర్త రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాల్సిందిగా తెలిపారు . ఇప్పుడు జరుగుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా కాంగ్రెస్ లో చేరడం తో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మనకు తెలుస్తుందని . కావున మెదక్ జిల్లా ప్రజలారా ఆ రెండు పార్టీ మాయమాటలను నమ్మొద్దు అన్నారు . రాబోయే రోజులలో మన పార్టీ ని బలోపేతం చేయాలని బూత్ కమిటీ లను పటిష్ట పరచాలని సూచించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, కరణం పరిణీత, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఏమ్మెలన్ రెడ్డి, గోడ రాజేందర్,యువ మోర్చా సతీష్, మహిళా మోర్చా బెండ్ వీణ, కిసాన్ మోర్చా సత్యనారాయణ, దళిత మోర్చా యాదగిరి, మూర్చల ప్రధాన కార్యదర్శి మెదక్ జిల్లా మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌కు ఫిక్స్డ్ వేతనం 18000/- ఇవ్వాలి

- సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

జహీరాబాద్, జులై 18(ప్రజా జ్యోతి న్యూస్): ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ ఆఫీస్‌లో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించి ఆఫీసులో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 15 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఈ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదని అన్నారు రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చి కనీస వేతనం ఫిక్స్డ్ వేతనం 18,000 ఇవ్వాలనీ, ఎగ్జామ్స్ పద్ధతిని, స్ఫుటమీ టెస్టులు ఆశాల తో చేయించే విధానం, ఏ ఎన్ సి టార్గెట్స్ రద్దు చేయాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిరేఖ, శశికళ, ఉపాధ్యక్షులు నందమ్మా, నాయకులు శ్యామల, లక్ష్మీ, తదితరులు ఉన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో రుణమాఫీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

సిద్దిపేట ప్రజాజ్యోతి: ఇచ్చిన మాట కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి ఏక కాలంలో లక్ష రుణమాఫీ చేయడం ఆగస్ట్ 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారాని ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్ తెలిపారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన మాట ప్రకారం తన ఎమ్మెల్యే పదవికి స్పీకర్ ఫార్మేట్ లో రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు లాంటిదని ఆయన ఆన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ వద్ద రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జులై 18చరిత్రలో సువర్ణ క్షరాలతో లికించదగ్గరపజన్నారు.. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తమ వైఖరి మార్చుకోవాలని చక్రధర్ గౌడ్ హితువు పలికారు. అనంతరం బాణసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివప్ప , శివప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లిన కుటుంబానికి పుత్రశోకం మిగిలిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, సీనియర్ నాయకుడు బాలరాజు అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన భరత్- లక్ష్మి దంపతుల కుమారుడు వీధి కుక్కల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు పరామర్శించారు. పట్టణాల్లో, గ్రామాల్లో వీధి కుక్కలు, కోతులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి కుక్కలు, కోతుల బెడద నుండి పరిష్కారం చూపాలని అన్నారు. వీధి కుక్కల దాడిలో మృతి చెందిన విహాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించడంతోపాటు ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు లింగం,సత్యనారాయణ, బాపురెడ్డి, రాధాకృష్ణ, బాబు పలువురు పాల్గొన్నారు.

హరీష్ రావు రాజీనామా చేయాలి

సిద్దిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రుణమాఫీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానని , రుణమాఫీ సాధ్యం కాదని సవాల్ చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు భూపతి గౌడ్ అన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడానికి నేడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు . సీఎం రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే హరీష్ రావు కూడా మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కళ్ల ముందే రుణమాఫీ జరుగుతుంటే చూసి ఓర్వలేక, రాజీనామా చేయలేక, రుణమాఫీ విషయంలో తప్పులు వెతకటం మొదలు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. రాజీనామా చేయకపోతే గ్రామాల్లో ప్రజల బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు ద్వారా ప్రజల సమస్యలను వివరించడానికి మరియు పరిష్కారానికై ప్రజాపాలకే సేవా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని నేషనల్ ఇన్ఫర్మేషన్ కార్యాలయంలో(ఎన్ ఐసి) ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.జిల్లాలో 23 మండల కేంద్రాల్లో 5 మున్సిపాలిటీలతో పాటు కలెక్టరేట్ లో ప్రజాపాల సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎల్లప్పుడూ కార్యాలయ సమయవేళల్లో ప్రజలకు గ్యారంటీ లపైన ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కేంద్రానికి విచ్చేసి పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, ఈడిఎం ఆనంద్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను ఏ గ్రూపులోకి మార్చాలని తాసిల్దార్‌కు వినతిపత్రం

అల్లాదుర్గం జులై 18 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపుమేరకు ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని కోరుతూ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకంటి భూమయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ సతీష్ కుమార్ వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా, సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముదిరాజులను బీసీ డీ నుండి ఏ లోకి మార్చాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ నేటికీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, ఇది చాలా విచారకరమన్నారు. 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలని, ఆర్థిక స్తోమత లేక ముదిరాజులు విద్యలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ద్వారా 100% మత్స్యకారులకు చేరే విధంగా చేపట్టాలని, దానికి సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ముదిరాజ్లను బీసీ డీ నుండి ఏలోకి వెంటనే మార్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహా సంఘం ఉపాధ్యక్షులు భవాని అంజయ్య, అల్లాదుర్గం గ్రామ అధ్యక్షులు మురారి రాములు, మండల నాయకులు పల్లె గడ్డ రాజు, దొంత లక్ష్మయ్య, గోండ్ల సాయిలు, నీళ్ల బేతయ్య, కృష్ణ, శంకర్, రాములు, నర్సింలు గోపాల్, బోయినీ రాజు తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలి

- రుణమాఫీ విషయంలో ఎలాంటి మెసేజ్లు ఫైల్స్ ఓపెన్ చేయవద్దు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: రుణమాఫీ విషయంలో ఎలాంటి మెసేజ్లు ఫైల్స్ ఓపెన్ చేయవద్దు అన్నారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో APK ఫైల్స్ పంపిస్తున్నారు. అన్నారు accept చేస్తే మన వాట్సప్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి ప్రతి గ్రూప్ నకు మెసేజ్ వెళ్ళున్నది. ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే / ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రెండింగ్ లో వున్న టాపిక్(ఋణ మాఫీ) ద్వారా APK ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు.అన్నారు ఏదయినా APK ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు.అన్నారు మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే తరిగి రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. అని ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా @ 1930 కీ కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in మెయిల్ చేయాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

రైతుల ఆత్మబంధువు సిఎం రేవంత్ రెడ్డి

- టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: ఏక కాలంలో రైతుల రుణాన్ని మాపీ చేస్తామని ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాటను అమలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఆత్మ బందువుగా మారాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ నాయిని నరసింహ రెడ్డి అన్నారు.గురువారం నాడు ఏక కాలంలో రైతుల లక్ష రూపాయల రుణాన్ని మాపి చేస్తున్న సందర్భంగా సిద్దిపేట 15 వ వార్డు ఇమాంబాద్ లో రైతులు పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి , మిఠాయిలు పంచుకుని సంబరాలు జరిపారు. ఈసందర్భంగా నాయిని నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశల వారిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. ఆగస్టు 15 వ తేదీ లోపు రెండు లక్షల రుణ మాపి ముమ్మాటికి జరిగితీరుతుందన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో విజయం సాధించి తీరుతుంది. ఈ కార్యక్రమంలో మార్క శేఖర్, నాయిని సురేందర్ రెడ్డి, వంశిరెడ్డి, ఉప్పెన ప్రసాద్, ఉప్పెన రాజశేఖర్, అక్కినపల్లి వెంకట్ రెడ్డి, నాయిని పాపిరెడ్డి, గాండ్ల దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

-పురపాలక చైర్మన్ ముకుంద అశోక్

పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):
పరిగి పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డులో ఇంటింటి డెంగ్యూ మరియు మలేరియా వ్యాధులపై పరిసరాల పరిశుభ్రత గురించి పురపాలక చైర్మన్ ముకుంద

అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య, హెల్త్ ఆఫీసర్ సబ్ యూనిట్ వెంకన్న అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు నిల్వ ఉన్న నీటిని తీసివేస్తూ అందులో తిమీపాస్ మందును పిచికారి చేయడం ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ ద్వారా దోమలను నివారణను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మునీర్, కో ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రాఘవేందర్, పురపాలక అధికారులు శ్రీనివాస్, వీరేష్, యువ నాయకులు నరేష్ యాదవ్, పారిశుద్ధ్య విభాగం వినోద్, జగన్, ఆశ వర్కర్లు, మెగ్మా సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-సియం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
-రైతుల కళ్ళలో ఆనందం
-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ జులై 18ప్రజా జ్యోతి :- రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అప్పుల ఊబిలో ఇరుక్కుపోయిన రైతులను ఆదుకునేందుకు ఏక

టైములో రుణమాఫీ చేసిన గొప్ప మనసున్న నాయకుడు అన్నారు. గురువారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా రైతు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులకు మరిచిపోని విధంగా తీపి కబురు అందించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్నారు. ఒకే సమయంలో రైతు రుణమాఫీ కావడంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది అన్నారు. రైతు ప్రభుత్వం రైతే రాజు అనే నానుడి మాటను నిజం చేస్తున్న ఏకైక ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, మాజీ జెడ్పిటిసి దారాసింగ్, సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల,కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, బంటు మల్లప్ప, బంటువేణు , సంగీత ఠాగూర్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

-ప్రభుత్వం ద్వారా 18 వేల వేతనం చెల్లించాలి
-తాండూరు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన ఆశ కార్యకర్తలు

తాండూరు జులై 18ప్రజా జ్యోతి :- గ్రామీణ పట్టణ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి సిఐటియు ఆధ్వర్యంలో వినపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ (ఆరోగ్య) కార్యకర్తలకు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం ద్వారా రూ 18వేల రూపాయలు చేస్తామని అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కారం మని హామీ ఇచ్చి నేటికి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించి ప్రమాద బీమా సౌకర్యం ద్వారా రూ 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ధారాసింగ్,కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బంటుమల్లప్ప, ఆశ కార్యకర్తలు సుజాత,లక్ష్మి, శ్రీదేవి,రాజమణి, రమాదేవి, కాంచన, శశికళ, సరిత, సులోచన, రేణుక, అరుణ,యాదమ్మ,పుణ్యవతి, తదితరులు ఉన్నారు.

రుణమాఫీ జీవో 567ను రైతుల రుణమాఫీకి ప్రయోజనకరంగా సవరించాలి

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్

పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన జీవో నెం.567 తేది: 15.7.2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల కొన్ని అంశాలను సవరించి 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధిపొందే విధంగా సవరించాల్సిందిగా సిపిఎం పరిగి ఏరియా కమిటి ప్రభుత్వాన్ని కోరుతూ నేడు పరిగి పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపోయి వేరే కాపురం పెట్టుకున్న వారికి రుణమాఫీ వర్తించదని, ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారని అన్నారు. ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందని, అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేశారాని, వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్యయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించారని తెలిపారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల్లో ఉండి వచ్చిన వారే ఎక్కువ. రీ%-%షెడ్యూల్డ్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నదని అన్నారు. గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణారు 3.5 సంవత్సరాల వాయిదాలపై రీ%-%షెడ్యూల్ చేశారని తెలిపారు. వీరికి రుణమాఫీ వర్తించదని, రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షలకు పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టారని అన్నారు. గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయి. చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014, 2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదు. అట్టి వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉంది. వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరు. ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభించడంతో రైతుల పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. జూన్%-% సెప్టెంబర్ మధ్య రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు చెల్లించడం సాధ్యం కాదు. పిఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడిరచడం వలన చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారని అన్నారు. రాష్ట్రంలో 72లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ బ్యాంకులు 43లక్షల మందికి మాత్రమే అప్పులిచ్చాయి. పిఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికే వర్తింపజేశారు. అందువలన పిఎం కిసాన్ డేటాను వర్తింపజేయడం వలన అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేకపోతారు. 12.12.2018 నుండి

9.12.2023వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింపజేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి 2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ%-%షెడ్యూల్ చేశాయి. గతం నుండి బ్యాంకులు "బుక్ అడ్జెస్ట్‌మెంట్" ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయి. అందువల్ల 9.12.2023 తర్వాత రీ%-%షెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా జీవోను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు ఎహ్.సత్యయ్య, రఘురాం, సీచ్.సత్యయ్య, వెంకటయ్య, అనంతయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ డబ్బులు రైతులకు చేరేలా బ్యాంకర్లు,విస్తీర్ణ అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిది, జూలై18,(ప్రజా జ్యోతి):
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ ద్వార జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

గురువారము కాల్లెక్టరెట్ కాన్ఫరెన్సు హాలు నందు బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశం లో పరిగి శాసన సభ్యుడు రాం మోహన్ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు అన్నారు. జిల్లా లో 46,633 మంది రైతులకు గాను 256.26 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండ వారి ఖాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల యొక్క లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అదార్ కార్డు , భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామా పంచాయతి లో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలనీ వ్యవసాయ అధికారికి ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టులో రైతుల పేర్లు లేని యెడల జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయం నందు రుణమాఫీ సహాయ కేంద్రము టోల్ ఫ్రీ నెంబర్ లకు 9989291049 , 9000470989 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశం లో ఎల్ డి .ఏం యాదగిరి, ఎస్ బి ఐ రిజినల్ మేనేజర్ పల్లం రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కళ్ళల్లో ఆనందాలు నింపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే

రైతుల ఖాతల్లోకి రుణమాఫీ నగదు బదిలీ

యాలాల్ జులై 18 ప్రజా జ్యోతి
తెలంగాణ రైతుల కళ్ళల్లో ఆనందాలు నింపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం ఈ యాలాల మండల కేంద్రంలోని రైతు వేదికలో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించగా ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. 11.50 లక్షల మంది రైతుల

ఖాతాల్లోకి నేడు డబ్బులు జమకానున్నాయన్నారు. ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు వేడుకగా ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, రైతులు కలిసి నిర్వహించుకుంటున్నారన్నారు. తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉండగా రెండు లక్షల లోపు రుణాలు ఉన్న వారిలో 70 లక్షల మందికి రైతు రుణాలు ఉన్నాయన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు మాఫీ జరుగనున్నాయన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. మొత్తం అర్హులైన వారిలో 6.36 లక్షల మందికి రేషన్ కార్డు లేవన్నారు. స్కీము అమలుకు ముందే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారన్నారు. ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఐసిసి చైర్మన్ సురేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప కరణం పురుషోత్తం రావు సిద్రాల శ్రీనివాస్ డైరెక్టర్ మొగులప్ప మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

'ఉపాధి హామీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి' నారాయణ ఖేడ్ శాసనసభ్యునికి వినతి పత్రం

కల్హేర్ జూలై 18 ప్రజాశక్తి
ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికు వినతి పత్రం

అందించారు. నియోజవర్గంలోని ఏపీవోలు, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లో కలిసి ఎమ్మెల్యేను కలిసి తమసమస్యలను విన్నవించారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు విన్నవించారు శాసనసభ్యులు వినతి పత్రం తీసుకొని ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క కష్టసుఖాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి యొక్క దృష్టికి తీసుకో రాగలను అని తెలిపారు ఉపాధి హామీ చెందిన సిబ్బంది షాహిద్, మధు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల మోడల్ స్కూల్ లో మాక్ పోలింగ్

- విద్యార్థి దశ నుంచి ఎన్నికల నిర్వహణ పోలింగ్ పై అవగాహన

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టేనావతి

చేవెళ్ల జూలై 18(ప్రజా జ్యోతి):
చేవెళ్ళ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల లో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎం పై ఓటింగ్ విధానం, కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన

కల్పించారు. ప్రిన్సిపాల్ టేనావతి పర్యవేక్షణలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. మొత్తం మాక్ పోలింగ్ ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గల్ మరియు క్యాప్టెన్ వైస్ క్యాప్టెన్ పదవులకు 42మంది విద్యార్థులు నామినేషన్ వేయగా, ముగ్గురి నామినేషన్లను తిరస్కరించారు. ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఓటు వేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి పిల్లలకు ఎన్నికల నిర్వహణ, పోలింగ్ పై అవగాహన

కల్పించేందుకు మాక్ ఎన్నికలను నిర్వహిస్తారని అన్నారు. సోషల్ డిపార్ట్మెంట్ మల్లీశ్వరి మాట్లాడుతూ.. భవిష్యత్ లో యువ ఓటర్లను బ్యాలెట్ వేయడానికి అనుభవం ఏర్పడుతుందని, పాఠశాలలో మాక్ ఎలక్షన్ ద్వారా విద్యార్థులు ఓటు హక్కు విలువ తెలుసుకొని నిజమైన నాయకుని ఎన్నుకునే అనుభవం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ డిపార్ట్మెంట్ ప్రసన్న కుమారి, శ్రీదేవి, సుధీర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలాలి, వినాయక్ నగర్ లలో సీసీ రోడ్లు పనులు ప్రారంభం

-నిర్మాణ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్లు

మౌలాలి, జూలై 18, (ప్రజాజ్యోతి):
మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ లలో గురువారం సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనాయి. మౌలాలి హనుమాన్ నగర్ లో సీసీ రోడ్డును కార్పొరేటర్, ఏఈ మధురిమతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా

కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... గత ఏడాది ఈ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. గత 2 సంవత్సరాల క్రితం తన ప్రతిపాదన కార్పొరేటర్ మేరకు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి రూ 80 లక్షల మంజూరు చేశారని చెప్పారు. జనవరిలో ఈ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం జరగగా, ఈ రోడ్డు తవ్వి పెట్టి 7 నెలలు అయిందని, కాంట్రాక్టర్లు బిల్లుల రాలేదన్న నెపంతో నిర్మాణ పనులు నిలిపి వేశారని తెలిపారు. ఎన్నో ఆటంకాల తరువాత ఈ రోజు హనుమాన్ నగర్ రోడ్డు పనులు పునః ప్రారంభం కావడం సంతోషకరమని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, నాయకులు శివగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వినాయక్ నగర్ లో..వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ సాయిరాం బేకరి లైన్ లో 22 లక్షల రూపాయల జీహెచ్ ఎంసీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ పనులను గురువారం కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సాగర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా నాయకులు శ్రుకేష్ గౌడ్, సాయిసురేష్ , జగదీష్ చారీ, భార్గవ్ , కాలనీవాసులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నేత 'పిట్టల శ్రీనివాస్' పుట్టిన రోజు సంబురం

మౌలాలి, జూలై 18, (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, వినాయక్ నగర్ మాజీ కౌన్సిలర్ పిట్టల శ్రీనివాస్ నేత పుట్టిన రోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఓల్డ్ సఫిల్ గూడలోని బీసీ భవన్ లో బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు ఐలన్న ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పిట్టల శీను జన్మదిన వేడుకలు జరిగాయి. బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు, సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, శ్రేయోభిలాషుల ఆనందోత్సాహాల నడుమ శ్రీనివాస్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను కలిసి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, శంకర్ నాయక్, బీసీ కులాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు బత్తిని నర్సింహా గౌడ్, జినుకుంట్ల రమేష్ గౌడ్, కోశాధికారి అప్పాల శ్రీనివాస్, కార్యదర్శులు వంగరి శ్రీనివాస్ నేత, కాసర్ల నాగరాజు, మల్కాజ్గిరి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సాంబ రాజ్ ముదిరాజ్, తోట నాగేష్, నాయకులు గోపాల్ గౌడ్, ఎం.బాల్ రెడ్డి, సి.శ్రీనివాస్ రెడ్డి, శివంది ఆంజనేయులు ముదిరాజ్, దండు ప్రసాద్ ముదిరాజ్,లక్ష్మినర్సయ్య, సుధాకట్,లక్ష్మినారాయణ, లక్ష్మణ్,

ఎం.నాగరాజ్ మెత్తరి, కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజ్, బీఆర్ ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు

– రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి / సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయవచ్చు రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బ్యాంకింగ్, అగ్రికల్చర్ అధికారులతో సమీక్షా

జగిత్యాల ప్రతినిధి : జులై 18 (ప్రజాజ్యోతి) : జగిత్యాల కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రభుత్వ, ప్రవేట్ బ్యాంకింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం క్రాప్ లోన్ రుణమాఫీకి సంబంధించి రుణం తీసుకున్న వారికి రుణమాఫీ వర్తింపచేయాలని, ప్రతి కుటుంబానికి ఒక్కరు మాత్రమే అర్హులని ప్రభుత్వం జి.ఓ జారీ చేసిందని, విధి విధానాలు తప్పక పాటించాలని నిర్లక్ష్యం వహించరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. 367 జి.ఓ క్రాప్ లోన్ కట్‌ఆఫ్ డేట్ లోపు ఉన్న ప్రతి రైతులకు రుణ మాఫీ కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రైతులలో ప్రధానంగా కొందరు ఈ-%ఎఎఇ% కానీ వారు ఉన్నారని, వారికి కూడా ఇబ్బంది కలగకుండా ఈ-%ఎఎఇ% చేయించాలని కోరారు. మహిళా శక్తి క్యాంటీ న్లు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో 300 మంది లబ్ధిదారులు రుణాలు రిజెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు.అలాగే రైతు మిత్ర, కౌలు రైతు అర్హులు కాదాని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో జడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఎల్.డి.యం. రాం కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి, %ణ=ణూ% సంపత్ రావు, బ్యాంక్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓసి 2 కార్మికుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, జులై 18 (ప్రజాజ్యోతి) ఆర్-3 ఓ సి పి 2 ప్రమాదం లో మృతిచెందిన సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులను రామగుండం ఎమ్మెల్యే రాజ ఠాకూర్ మక్కాన్ సింగ్ పరామర్శించారు. పరామర్శించారు. గురువారం సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మినిమం వేజ్ బోర్డు చైర్మెన్ జనక్ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు శ్రీను బాబు తో కలిసి కార్మికుల మృతదేహాలను సందర్శించారు.బాధిత కుటుంబాలను కలిసి వారిని ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదం జరిగి కార్మికుల మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తన భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రైతు రుణమాఫీ చేయడంపై ఖనిలో హర్షం

గోదావరిఖని , జులై 18 (ప్రజాజ్యోతి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పంట రుణమాఫీ చేయడం పై గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గురువారం స్థానిక ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం రైతన్నలకు ఏక కాలంలో వడ్డీతో కలిపి రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఉత్సాహంగా వ్యవసాయం చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచించిందని,అందుకే ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్నారని ,రైతులను రాజులను చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు.జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలలో రైతు రుణమాఫీ సంబరాలు చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, మహంకాళి స్వామి, కొలిపాక మల్లయ్య సుజాత, దీటి బాలరాజు, పెద్దెల్లి ప్రకాష్, మారేల్లి రాజిరెడ్డి, ఎండి ముస్తఫా, నాయిని ఓదెల యాదవ్, కొప్పుల శంకర్, పాతపల్లి ఎల్లయ్య, బొమ్మక రాజేష్, సింహాచలం,గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, ఫజల్, గుమ్మడి రవి, దూళికట్ట సతీష్, మాల మధు, గుండేటి రాజేష్, అల్లి శంకర్, నజీమ్, ఉదయ్, దాసరి విజయ్, ఉల్లంగుల రమేష్, ఆసిఫ్ పాషా, దేవేందర్ రెడ్డి, కుడిదల శివ, గడ్డం శ్రీనివాస్, గజబింకార్ బాబు, మారంగుల రమేష్, ఎండి యాకూబ్, ఆడేపు రవి, హనుమ సత్యనారాయణ, ఆడెపు శంకర్, కలవల రంజిత్, పూసల సతీష్, పూసాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు

– మంత్రుల పర్యటన నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్‌తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి) నేడు పెద్దపల్లి జిల్లాలోని ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో జరుగనున్న మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో మంత్రుల పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, డీసీపీ ఎం.చేతనతో కలిసి పరిశీలించారు. ఓదెల – కొలనూరు రోడ్డు మార్గం, ఓదెలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దరాతుపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రదేశం, రెడ్డి గార్డెన్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపెల్లి జిల్లాలో జూలై 19న శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కూడిన మంత్రుల బృందం పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.ఉదయం హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం పెద్దపల్లి లోని ఓదెల మండలం కొల నూరు గ్రామానికి చేరుకుంటారని, ఓదెల కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును, కొలనురు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రుల బృందం ప్రారంభిస్తుందని తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాతుపల్లి గ్రామంలో నిర్మించతల పెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు మంత్రుల బృందం శంకుస్థాపన చేస్తుందని, రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటి జరుగుతుందని అన్నారు. అనంతరం మంత్రుల బృందం రైతు భరోసా సమావేశానికి హాజరయ్యేందు కు కరీంనగర్ బయలుదేరి వెళతారని పేర్కొన్నారు. జిల్లాలో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి

– రైతు ఇబ్బందులు పడకుండా చూడాలి
– జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు రుణమాఫీ కింద 194.64 కోట్లు జమ
– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
– రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో సమన్వయ సమావేశం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు.గురువారం కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించిన అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు సంబంధించిన 37,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పారు. రైతు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని రైతు రుణమాఫీని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. లేనిపోని అపోహలు సృష్టించేలా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీ పై రైతుల అనుమానాలను వృత్తి కల్పించేందుకు, సూచనలు, సలహాలు అందించేందుకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించాలని చెప్పారు. రైతుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా బ్యాంకుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

మండల అధ్యక్షుడు ప్రవీణ్ (టోనీ)

తంగళ్ళపల్లి జూలై 18 (ప్రజా జ్యోతి) రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ (టోని) అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రైతులకు స్వీట్లు తినిపిస్తూ.. బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నాయకుడని, రైతుల కష్టసుఖాలు చూసిన వ్యక్తిగా రైతుల బాధలు తెలిసి.. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇప్పుడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని వెల్లడించారు. వారి నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రుణమాఫీ చేస్తానని అలాగే పొడిగిస్తూ.. రైతులను అప్పులపాలు చేశారని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు రాజులుగా విరాజిల్లుతారని ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం తాడూర్ రైతు వేదిక వద్దకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెల్ల నర్సింగం గౌడ్, రైతు సెల్ అధ్యక్షుడు పొన్నం పర్షరాములు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రాత్రివేళ ఇసుక రవాణా

చేస్తే కఠిన చర్యలు తప్పవు

తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి

సుల్తానాబాద్ జూలై 18 (ప్రజా జ్యోతి) రాత్రివేళ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు సుల్తానాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలో ఉన్న ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ డ్రైవర్ల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ మానేరు వాగు పరివాహ ప్రాంతాల నుండి రాత్రివేళల అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇసుక ట్రాక్టర్ యజమానులకు డ్రైవర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఏఎస్ఐ తిరుపతి తో పాటు ట్రాక్టర్ ఓనర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆర్జీవన్‌లో ఎలక్ట్రిషన్ ఫిట్టర్ పోస్టులకు కౌన్సిలింగ్

గోదావరిఖని , జులై 18d(ప్రజాజ్యోతి) అర్.జి.1 ఏరియా కు సంబంధించి ఫిట్టర్ ఎలక్ట్రీషియన్ సర్వెస్ (ఉపరితల) కు సంబంధించి (ఏరియా వర్క్ షాప్, జిడి కే ఓసి5, సీ.ఎస్.పీ, ఎక్స్ ప్లోరేషన్ డిపార్ట్ మెంట్) కౌన్సిలింగ్ నిర్వహించారు. గురువారం గోదావరిఖని ఆర్ జీవన్ జీఎం కార్యాలయంలో జరిగిన ఈ కౌన్సిలింగ్ కు ఫిట్టర్ కు గానూ 12 మంది, ఎలక్ట్రీషియన్ కూ గానూ 9 మంది హాజరయ్యారు.ఎస్. ఓ. టు జి. ఏం రాం మోహన్, పర్సనల్ ఎజీఎం లక్ష్మి నారాయణ,ఏ జీఎం ఐ.ఈ డి ఆంజనేయులు, సీనియర్ పీఓ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ తాటికొండ శేషు కుమార్ ఆధ్వర్యంలో ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు.సీనియారిటీ ప్రాతిపదికన పూర్తి పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు.

ఆశాలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలి

– ఫిక్స్ డ్ వేతనం 18వేలు నిర్ణయించాలి
– సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన డిమాండ్
– ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వెళ్లకుండా ఆశాలను అడ్డుకున్న పోలీసులు

జగిత్యాల ప్రతినిధి : జూలై 18 (ప్రజాజ్యోతి) : ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుట ఆశా కార్యకర్తల 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని నిరసనలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయనికి సీఐటీయూ నేత సులోచన నేతృత్వంలో,ఆశ వర్కర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఆశాలను అక్కడికి వెళ్లి నిరసన తెలుపకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్ళేదిలేదని ఆశాలు పట్టుబట్టడంతో జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ పోలీస్ సిబ్బంది కలుగజేసుకుని కార్యాలయానికి కొంత దూరంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పీఏ కు ఇప్పించారు.ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ గ్రామాలల్లో ఆశాలతోనే ప్రభుత్వం అన్నిరకాల సర్వేలు చేయిస్తూ సరైన జీతాలు చెల్లించడంలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చలన్నారు. ఆశాలకు సరైన జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కో0టున్నారని సులోచన మండిపడ్డారు. చనిపోయిన ఆశాలకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలు, ఆరోగ్య శాఖ కమిషన్ ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సులోచన హెచ్చరించారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత మాట్లాడుతూ మాపై పని భారం మోపి ఫిక్స్ డ్ వేతనం చెల్లించడంలేదని పేర్కొన్నారు. 18వేల ఫిక్స్ డ్ వేతనం చెల్లించి పనిభారం తగించాలన్నారు. గ్రామాల్లో ప్రతి పనీ మేమే చేయాల్సి వస్తుందని ,కానీ సరైన వేతనం చెల్లించకపోవడం బాధాకరమన్నారు.23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమానికి వెనుకడుగు వేసేదిలేదన్నారు.సంఘం నాయకురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఆశాలంటే చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రసూతి, ఇతర కేసులు ఆసుపత్రులకు తీసుకెళ్లి మేమే దగ్గరుండి చేయిస్తున్న మాకు గుర్తింపు లేదని బాధ వ్యక్తంచేశారు. ఆదివారం తో పాటు పండుగలకు సెలవులు లేవని ఆశా వర్కర్ల పరిస్థితి దయనీయంగా ఉందని వెంటనే హామీలను నెరవేర్చాలని జయలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయికంటి దివ్య, జీవ లక్ష్మి, లావణ్య, వసంత, భాగ్యలక్ష్మి, జయ, ప్రేమలత, మంజుల, సంధ్య, రూప తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణకు సమష్టి గా కృషి చేయాలి : సిఐ శివప్రసాద్

కొత్తగూడెం, జూలై 18, ప్రజాజ్యోతి :
మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని 3టౌన్ సీఐ శివప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ ఆదేశాల మేరకు రామచంద్ర హైస్కూల్ విద్యార్థులతో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారుతుందని, వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులు తమ తల్లితండ్రులకు వివరించాలని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు.

పోలీసుల కార్టన్ సెర్చ్

–నెంబర్ ప్లేట్ లేని 50 ద్విచక్ర వాహనాలు సీజ్

ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి: మండల పరిధి బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో గురువారం తెల్లవారుజామున పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని 50 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. ఈసందర్భంగా ఇల్లందు డిఎస్పి మాట్లాడుతూ మండలంలోని ఆజాద్ నగర్ కాలనీలో నాకాబంది, క్యాషియో చేయటం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ సార్ ఆదేశాల మేరకు ఇల్లందు సిఐ, కొమరారం ఎస్ఐ, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పోలీసులు సుమారు 60 మందితో

ఆజాద్ నగర్ ను చెక్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నాకాబంధులో నెంబర్ ప్లేట్ లేని 50 వాహనాలు, కొత్త వ్యక్తులను అనుమానుతులను గుర్తించి చెక్ చేయడం జరిగిందన్నారు. ఏరియాలకు వచ్చే కొత్త వ్యక్తులు, అనుమానితుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆజాద్ నగర్ లో ఎవరైనా మాదకద్రవ్యాలు, గుట్కా, సారాయి విక్రయాలు, రవాణా జరిగిన సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గొప్పంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అదేవిదంగా కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని, నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలకు సీజ్ చేస్తామన్నారు. మరికొన్ని వాహనాలకు జరిమాన విధించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆజాద్ నగర్ లో యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, గంజాయి, సారాయి, ఆల్కాహల్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, కొమరారం ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులలో పోలీసుల నిర్లిప్తత తగదు

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్

ఖమ్మం టౌన్, జూలై 18 ప్రజా జ్యోతి: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసుల నిర్లిప్తత ఎంత మాత్రం తగదని ఇలాంటి కేసులలో సత్వరమే పోలీసులు స్పందించి విచారణ నిర్వహించి నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం చేయాలి అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ అన్నారు. గురువారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం మే 28వ తేదీన కులం పేరుతో దూషించిన ఘటనపై అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. నిందితుడు సూర నరసింహ రావు బీ ఆర్ ఎస్ నాయ కుడు కావడం మూలానా రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తున్న కారణంగా అట్రాసిటీ కేసు పట్ల పోలీస్ అధికారులు ఉదాసినత వహిస్తున్నట్లు ఉందని ఆరోపించారు. అగ్రకుల అహంకారం అనే భావనతో కులం పేరుతో దూషించడం జరిగినట్లు తెలుస్తోంది వివరించారు.నేటికీ ఫిర్యాదు చేసి నెలన్నర గడుస్తున్న పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకపోవడం విచారకరం అన్నారు. అజ్మీరా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రఘునాథ పాలెం మండలంలోని కె.వి బంజర గ్రామంలో తాను గత నాలుగు సంవత్సరాల నుండి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నాన ని తెలిపారు. ఈ సంవత్సరం మే 28వ తారీకునా కరెంట్ ఏ ఈ పి .సతీష్ , లైన్ మెన్ జి .సురేష్ సూచనలతో తాను కొందరికి ఇళ్లకు వెళ్లి , కరెంట్ బిల్లులు చెల్లించాల్సిందిగా కోరినట్టు పేర్కొన్నారు. ఈ విషయంలో సూర నరసింహారావు అనే వ్యక్తి తన దగ్గరకు వచ్చి , తన తల్లి ఇంటి దగ్గర ఉండగా కరెంటు బిల్లు కట్టమని ఎందుకు చెప్పావు ? నువ్వు ఎవరు చెప్పడానికి అంటూ తనను కులం పేరుతో దూషించడమే కాకుండా నన్ను ఎందుకు తిడుతు న్నావు అని ప్రశ్నించినందుకు భౌతిక దాడికి పాల్పడ్డాడు అని ఆరోపించారు .తనను ఎవరు ఏమి చేయలేరని , తనకు రాజకీయ నాయకులు తెలుసునని ... దూషించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు రఘునాథ పాలెం పోలీస్ లకు ఫిర్యాదు చేశానని , అయినా నిందితుడి పై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ విషయంపై జూన్ 18 న సిపి కు , జులై 9వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని తెలిపారు. వీరితోపాటు జాతీయ ఎస్టీ సంఘం కమిషన్ , రాష్ట్ర స్థాయిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తన కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వీరన్న నాయక్ , దేవళ్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి ..

ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కలిగించాలి .. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ..

కొత్తగూడెం జూలై 18, ప్రజాజ్యోతి :
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాని, ఇప్పటికే నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబులు, నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని స్థానిక శాసనసభ సభ్యులు

కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు, ఏర్పాటు చేయనున్న తాగునీరు బోరుకు గురువారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల్లో కల్పించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులే చదువుతారని భావన తొలిగినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు, పాలిటెక్నిక్, ఐటిసి, జూనియర్, డిగ్రీ కళాశాలు, పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాలు నిర్మించేందుకు, సౌకర్యాల కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరికోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు లేఖలు అందించామని తెలిపారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, వైస్ ప్రిన్సిపల్ జాస్తి రమేష్ బాబు, నాయకులు వాసిరెడ్డి మురళి సిబ్బంది పాల్గొన్నారు.

సంఘటితమైతేనే సమస్యలకు పరిస్కారం

సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

కొత్తగూడెం , జూలై 18, ప్రజాజ్యోతి:
చిరువ్యాపారులు చేసుకొని జీవనం సాగించే వారు సంఘటితంగా ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిస్కారం లభిస్తుందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ చికెన్ షాప్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణరంగ సంక్షేమ చట్టం తరహాలో చిరు వ్యాపారులకోసం సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలనీ ఏఐటీయూసీ అనాదిగా పోరాడుతోందని తెలిపారు. ఏఐటీయూసీ, సిపిఐ పోరాటాల ఫలితంగానే కార్మికవర్గానికి, ఉద్యోగులకు అనేక హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయని, కార్మికులు, ఉద్యోగులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ కృషి ఉందని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, బ్యాంకుల ద్వారా వ్యాపారాభివృద్ధి రుణాలు అందజేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో చిరు వ్యాపారులకు, కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు సమిష్టి నిర్ణయాలతో తమ సంఘాలను బలోపేతం చేయాలనీ, సంఘాల నాయకులు కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, కౌన్సిలర్ బోయిన

విజయకుమార్, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, చిరువ్యాపారులు, కార్మికులు ఎస్ కె మహబూబ్, ఎండి హబీబ్, నాసర్, బోయపాటి శ్రీను, జగన్, కుమార్, సాదిక్, రాంబాబు, ఎస్ కె ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పథకం అమలుపై బ్యాంకులు అధికారులతో సమీక్ష..

సమావే కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్త గూడెం 18 జులై ప్రజాజ్యోతి :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో లక్ష రూపాయలు లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈరోజు గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ యొక్క బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణములకు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 12-12-2018 వ తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు మరియు 09-12-2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా ఈరోజు లక్ష రూపాయల లోపు రుణాలు అన్నీ మాఫీ అవుతాయని తెలిపారు. పంట రుణమాఫీ పథకం గురించి సందేహాలు, ఇబ్బందుల పరిష్కారానికి పరిష్కార విభాగము ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు తమ ఇబ్బందులను ఈ పరిష్కార విభాగంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా హెల్ప్ డెస్క్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ 7416442798 మరియు అశోక్ కుమార్ వ్యవసాయ అధికారి 9550226672 సంప్రదించి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి మరియు అన్ని బ్యాంకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కాదు కందాళ ఎజెంట్‌వి..!

దొంగే దొంగ అన్నట్లుగా మాజీ సర్పంచ్ వ్యవహారం పార్టీల మధ్య చిచ్చు పెడితే సహించం ఎర్రగడ్డ అక్రమాల పై పొంగులేటి దృష్టికి తీసుకెళ్తాం

తిరుమలాయపాలెం, జూలై 18, ప్రజా జ్యోతి :
గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తుంటే తన తప్పులు ఎక్కడ బయట పడుతాయోనని దొంగే దొంగ దొంగ అని అరిచిన చందంగా మాజీ సర్పంచ్ వ్యవహారం ఉందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో స్థానికులతో కలిసి బిఆర్ఎస్ నాయకుడు గడ్డం వీరభద్రం అధ్యక్షతన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోలెపొంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి తీసుకుని వచ్చి ఆధారాలతో సహా పంచాయితీ కార్యదర్శి సుస్మిత పై జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయితీ అధికారికి, ఎంపిడిఓ, ఎంపీఓలకు పలుమార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో గ్రామస్తులంతా ఐక్యమత్యంతో కార్యదర్శి అక్రమాల పై పోరాడుతుంటే తనకు సంబంధం లేని విషయంలో మాజీ సర్పంచ్ తలదూర్చడం సబబుకాదన్నారు. ఈ అత్యుత్సాహం చూస్తుంటే తన అవినీతి అక్రమాలు బట్టబయలవుతాయని గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉన్నదని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీ కాదు కందాళ ఎజెంట్ వి..!

కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్న సదరు మాజీ సర్పంచ్ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఎజెంట్ గా పని చేశాడని, ప్యాకేజీ తీసుకుని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రచారం కూడా చేశాడని, కాంగ్రెస్ పార్టీకి ఓటు కూడా వేయలేదని దుయ్యబట్టారు. పంచాయితీలో చేసిన అవినీతి బయటపడకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అంటిస్తూ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నాడని కాంగెస్ నాయకులు అతని ట్రాప్ లో పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రగడ్డ గ్రామంలో సోదర భావంతో ఉంటున్న ఆయా పార్టీల నాయకుల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నాడని తెలిపారు.

కార్యదర్శి అవినీతి ఆగడాలు..!

గ్రామంలో కార్యదర్శి చేసిన అక్రమాలకు బాధితుల ద్వారా వెల్లడించారు. విద్యుత్ మీటర్, కళ్యాణ లక్ష్మి, జనన, మరణ ధృవీకరణ పత్రాలు

మంజూరుకు లబ్దిదారుల నుండి కార్యదర్శి వేల రూపాయలను బలవంతంగా వసూలు చేసినట్లు బాధితులు ఆరోపించారు. అడిగినంత ముట్ట జెప్పే వరకు ధృవ పత్రాలను ఇవ్వలేదని వాపోయారు. గ్రామసభలకు హాజరు కాని కోరం ప్రజల సంతకాలను మల్టీ పర్పస్ వర్కర్ల తో ఫోర్జరీ చేయించి ఇష్టారాజ్యంగా తీర్మానాలు చేసిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఉపాధి హామీలో పని చేయకుండానే మల్టీ పర్పస్ వర్కర్లు, వారి కుటుంబ సభ్యులకు మస్టర్ వేయించి వారి వద్ద నుంచి వేల రూపాయలను బలవంతంగా వసూలు చేశారని, అదే మల్టి పర్పస్ వర్కర్ తో మాజీ సర్పంచ్ ఇంట్లో మరుగుదొడ్లు కడిగించారని కన్నీటి పర్యంతమయ్యారు. కాగా పంచాయితీలో జరిగిన అవినీతి పై పంచాయితీ రాజ్ కమీషనర్ కి, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల బాబు రావు, మేడ వెంకన్న, కుక్క వెంకన్న, సోమనపల్లి వీరభద్రం, సోమనపల్లి నరేష్, ఘంటా క్రాంతి, పోలేపొంగు ప్రసాద్, మండల్లోజ్ ప్రభాకర్, గోవిందా అన్వేస్, బొడ్డు పల్లి కుమారి, ఉప్పే నిరోషా, గుంటి అమరావతి, చీమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వనంవారికిష్టాపురంలో రైతు రుణమాఫీ సంబరాలు

ముదిగొండ జూలై18(ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీల్లో భాగంగా రూ 2 లక్షల రైతు రుణమాఫీ మొదటి దశలో లక్ష రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంపరిధిలో వనంవారి కిష్టాపురంలో ముదిగొండ సొసైటీ

చైర్మన్ తుపాకుల యలగొండస్వామి ఆధ్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా ముందుకు పోతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దమ్మాలపాటి సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే యాకోబ్,ముండ్రా అప్పారావు పలువురు రైతులు పాల్గొన్నారు.

సీ యస్ సీ హెల్త్ ఉచిత క్యాంపు

ఐ యన్ టీ యు సీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభ%శీ లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 54 రకాల టెస్ట్ లు ఉచితం

ఖమ్మం టౌన్, జూలై 18 ప్రజా జ్యోతి:
సీ యస్ సీ హెల్త్ ఉచిత క్యాంపు ఐ యన్ టీ యు సీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న వారికీ ఉచితంగా స్థానిక వర్తక

సంఘము భవనం లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆదేశాలు మేరకు జిల్లా కార్యదర్శి గజ్జి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. హెల్త్ క్యాంపు ను ఐ యన్ టీ యు సీ మహిళ విభాగం అధ్యక్షురాలు కొండా పద్మ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ 2 లక్ష సిఎం రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి చరిత్ర సృష్టించి మాట నిలబెట్టుకున్నారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. లేబర్ కార్డు ఉన్న వారికీ 54 రకాల టెస్ట్ లు షుగర్ , థైరాయిడ్ , విటమిన్ డి , లివర్ , కిడ్నీ , మొదలగు అన్ని వైద్య పరీక్ష లు ఛేహించి ఆరోగ్యం గా ఉండాలన్నారు . ఈ కార్యక్రమం లో డాక్టర్లు సాయి కిరణ్ , అశోక్ , జిల్లా ఐ యన్ టీ యు సీ ఆర్గనైజషన్ సెక్రటరీ వీసరి అంజయ్య , పోతగాని రమణ కుమార్ , పతాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చేనేత హస్తకళ ప్రదర్శనను ప్రారంభించిన ఖమ్మం మేయర్

ఖమ్మం ప్రతినిధి , జూలై 18 ప్రజా జ్యోతి: నగరంలో మయూరి సెంటర్ శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను మున్సిపాలిటీ కార్పొరేషన్ నగర మేయర్ పునుకొల్లు నీరజ నిర్వాహకులు కంభంపాటి పద్మజా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్థపు మురళితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి

ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రజలందరికీ కావాల్సిన వస్తువులు అన్ని ఒకే చోట దొరకడం గమ్మార్థమని దీనిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. స్థానిక పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఆషాడ మరియు శ్రావణ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న మేగా సేల్ శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను సందర్శించి అవసరమైన వస్తువులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ద్వాక్రా మరియు చేనేత ఉత్పత్తులు అలాగే అఖిల భారత హస్తకళావస్తువులు , నగిషి వస్త్రముల ప్రదర్శన అమ్మకాలు ఆగస్టు 9వరకు ప్రతిరోజు ఉదయం గం ॥ 10-00 ల నుండి రాత్రి గంఎఎ 9-00 ల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు పద్మాజా పేర్కొన్నారు.

దిశా మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ ప్రారంభం

డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ను సన్మానించిన దిశా మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ బృందం

ఖమ్మం టౌన్, జూలై 18 ప్రజా జ్యోతి: నగర మేయర్ పూనుకోల్లు నీరజా చేతుల మీదుగా ప్రారంభించబడ్డ దిశా మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ కు పర్యటనలో భాగంగా వచ్చిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ను డాక్టర్ క్రాంతి రణదేవ్ మరియు మేనేజర్ మేకల సుగుణ రావు శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి మనలను పొందాలని

సూచించారు . అలాగే హాస్పిటల్ యొక్క స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు . సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ , సిపిఎం జిల్లా కార్య దర్శి నున్న నాగేశ్వర రావు , బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు , డాక్టర్ కాకి భాస్కర్ , ఐఎంఏ అధ్యక్షలు డాక్టర్ కంభంపాటి నారాయణరావు , జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , ప్రయివేట్ వైద్యుల సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు , మాజీ డీసీసీబీ ఛైర్మెన్ కూరాకుల నాగభూషణం , కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి చంద్రం , జ్యోతి రెడ్డి , కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ , డాక్టర్ హరినాథ బాబు , డాక్టర్ కోటేశ్వరరావు , నగర ప్రముఖ వైద్యులు శివరామ కృష్ణ లు నూతన దిశా హాస్పిటల్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలం రవీందర్ రెడ్డి , డోర్నకల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనువాసు , బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ , జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , గోవింద వెంకన్న , రవి , రమేష్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధీకరణ ఆవిష్కరణలపై బూన్ స్టార్టప్ దృష్టి

- భారత్ లో బూన్ స్టార్టప్ పై పెట్టుబడికి రోకా వెంచర్ సిద్ధం
- ఇదివరకే 5మిలియన్ల యుఎస్ డాలర్లు సేకరించిన బూన్



అమీర్పేట్,జులై18(ప్రజాజ్యోతి) : రిమోట్ ఆధారితంగా నీటిని శుద్ధి చేయడానికి నూతన ఆవిష్కరణలపై ప్రముఖ వాటర్ టెక్ సంస్థ బూన్ దృష్టి సారించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ లోని రోకా స్టార్టప్ తో పాటు పలు సంస్థలపై పెట్టుబడి పెట్టడానికి బూన్ నిధుల సేకరణ చేపట్టిందని, ఇదివరకే 5మిలియన్ యుఎస్ డాలర్లను సేకరించినదని పేర్కొన్నారు. బూన్ ఈక్విటీ, డెట్ లో ప్రీ సిరీస్ ఎ ఫండింగ్‌లో 5 మిలియన్ యుఎస్ డాలర్లను సేకరించిందని, ఈ రౌండ్‌కు స్పానిష్ రోకా గ్రూప్ వెంచర్స్ నాయకత్వం వహించిందని, రోకా గ్రూప్ వెంచరింగ్ ఫండ్, ఇతరుల భాగస్వామ్యంతో భారతదేశంలో స్టార్టప్ రోకా మొట్టమొదటి పెట్టుబడిని సూచిస్తుందని పేర్కొన్నారు. బూన్ యాప్ ఆధారిత నాణ్యత సర్దుబాట్లతో ప్రతి ఒక్క నీటి చుక్క నాణ్యతను పర్యవేక్షించడానికి ప్యూరిఫైయర్ ఆవిష్కరణలకు సహాయపడుతుందని, నీటి శుద్ధీకరణ వ్యవస్థల అధిక సామర్థ్యం, విశ్వసనీయతను నిర్ధారించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి బూన్ దాని పేటెంట్ పొందిన సాంకేతికతలను ప్రిడిక్టివ్ ఫిల్టర్ నిర్వహణగా ఉపయోగిస్తుందని తెలిపారు.ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి డాక్టర్ విభా త్రిపాఠి, పెన్ స్టేట్ పూర్వ విద్యార్థి అద్వైత్ కుమార్ 2015లో సహస్థాపన చేశారని, బూన్ (గతంలో స్వజల్ అని పిలుస్తారు) అనేది ఆరోగ్యకరమైన శరీరానికి స్వచ్ఛమైన, అత్యంత పోషకమైన నీటిని అందించడం ద్వారా తాగునీటి చుట్టూ ఉన్న జడత్వాన్ని సవాలు చేసే సాంకేతికత స్టార్టప్ అని పేర్కొన్నారు.

తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

మొదటిపేజీ తరువాయి..

మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ పక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం

భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆరోజు సమయం సరిపోవకపోవడంతో ఆభరణాల తరలింపు పక్రియ చేపట్టకుండా ఆపేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక...మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు. జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నాథుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి... రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు...

బొగ్గుగనుల వేలం రద్దుచేయాలి

మొదటిపేజీ తరువాయి..

వేలం వేయడాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య డిమాండ్ చేశారు. దేశంలోని 60 బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజ్‌భవన్‌ను గురువారం ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏరియా నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బడితల సమ్మయ్య మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి రాగానే త్వరగతినా 60 సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగించే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం వల్ల దేశంలో అనేకమంది ఉద్యోగాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని శ్రావణపల్లి ఓసీని వేలం వేయడానికి కేంద్రప్రభుత్వం సిద్ధపడిందని, తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని అడ్డుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేసి, దేశంలో 60 బొగ్గు బ్లాకులను సింగరేణికే అప్పగించి, కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, లేకుంటే టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తొంబై ఆరేళ్ల వయస్సులో ఇరవై ఏళ్ల యువతకు స్ఫూర్తి?

మహిళా ప్రొఫెసర్ శాంతమ్మ ఎందరో ప్రముఖులకు ఆదర్శం
సమాజానికి సరికొత్త ఒరవడి మానవతావాదిప్రొఫెసర్ శాంతమ్మ
తననాలెడ్జ్,తెలుసుకున్నఅంశాలు పదిమందికినేర్పాలన్నతాపత్రయం
జీతభత్యాల పై అంతగా ఆపేక్ష లేని ఆశయాల దొంతర శాంతమ్మ

చెన్నూరి అన్వేషి
ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి

శాంతమ్మవనిచేన్తన్నసెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజు కూడా తన శిష్యుడే. అంతేకాదు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వంటి వారు ఎందరోహౌ శాంతమ్మహౌ శిష్యులుగా ఉన్నారు. ఆమె కుటుంబం కూడా సమాజానికి ఎన్నో సేవలు అందించింది. ఆమె భర్త చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి కూడా అధ్యాపకుడిగా పనిచేశారు. జాతీయస్థాయిలో కీలక ఆర్గనైజేషన్ అయిన ఆర్ఎస్ఎస్ లో మూడు రాష్ట్రాలకు సంఘ్ చాలక్ గా పనిచేసి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తరువాత వయస్సుకు వృద్ధాప్యంకానీ మనస్సుకి కాదని నిరూపించారు తొంబై ఆరేళ్ల మహిళ ప్రొఫెసర్. యంగ్ ఏజ్ లోనే ఏమి చేయలేమని నిరాశ నిస్పృహలతో ఇంటికే పరిమితమవుతున్న ఈ రోజుల్లో వయోభారంతో

నడవలేని స్థితిలో కూడా మానసిక దృఢత్వంతో ఆమె సేవలు అందరికీ అందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారా? ఇంతకీ ఎవరా మహిళ? ఆమె ఎక్కడుంటారు? ఏం చేస్తున్నారనే సందేహంలో ఉన్నారు కదా? ఆమె ఒక మహిళ ప్రొఫెసర్ తన గురించి తెలియాలంటే ఆమె స్ఫూర్తిదాయకమైన స్టోరీ పూర్తిగా చదవాల్సిందే! మహిళ పేరు శాంతమ్మ. వయసు ప్రస్తుతం 96 ఏళ్లు. 1951లో ఆంధ్ర యూనివర్సిటీలో ఫిజిక్స్ లెక్చరర్ గా జాయిన్ అయ్యారు. ఆ తరువాత సుమారు నాలుగు దశాబ్దాల పాటు విజయవంతంగా ఆమె తన సేవలు అందించారు. 1989లో పదవీ విరమణ పొందిన శాంతమ్మ అదే ఆంధ్ర యూనివర్శిటీలో కొన్నేళ్ల పాటు గౌరవ అధ్యాపకురాలిగా పనిచేశారు. ప్రస్తుతం విజయనగరం జిల్లాలోని సెంచూరియన్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫిజిక్స్ ఆప్టిక్స్ సబ్జెక్టును విద్యాబోధన చేస్తున్నారు.

శాంతమ్మ విశాఖపట్నంలో నివాసం ఉంటారు. ఈమెకు జీతభత్యాల పై అంతగా ఆపేక్ష ఉండదు. కానీ, తనకు ఉన్న నాలెడ్జ్, తాను తెలుసుకున్న అంశాలు పదిమందికి అందించాలనే తపన ఆమెను నడిపిస్తుంటుంది. అందులో భాగంగానే విశాఖపట్నం నుండి సుమారు 140 కిలోమీటర్ల మేర ప్రతిరోజు ప్రయాణించి విజయనగరం లో విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలో లేని కొత్త కొత్త విషయాలను తెలియజేస్తారు. విద్యాబోధనలోనే కాకుండా విద్యార్థులతో కలిసి నవ్వుతూ నవ్విస్తూ సరదాగా గడుపుతారు.

ఆమె యూనివర్శిటీలో ఆధ్యాపకురాలిగానే కాకుండా అమెరికా,బ్రిటన్,దక్షిణ కొరియాలోని అనేక యూనివర్సిటీల కు విజిటింగ్ ప్రొఫెసర్ గా కూడా సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకుహౌ శాంతమ్మ 17 మందికి పీహెచ్ డీ పట్టాలు,నలుగురికి ఎంఫిల్ పట్టాలు అందజేశారు. ఈ వయస్సులో కూడా ఈమె అనేకపరిశోధనలుచేస్తున్నారు ఇప్పుడు కూడా నేటి యువత కోసం కొత్త విషయాలతో కూడిన రెండు పుస్తకాలు రాస్తున్నారు. శాంతమ్మ పనిచేస్తున్నసెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజు కూడా తన శిష్యుడే. అంతేకాదు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి వారు ఎందరోహౌశాంతమ్మహౌశిష్యులుగా ఉన్నారు. ఆమె కుటుంబం కూడా సమాజానికి ఎన్నో సేవలు అందించింది. ఆమె భర్త చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి కూడా అధ్యాపకుడిగా పనిచేశారు. జాతీయస్థాయిలో కీలక ఆర్గనైజేషన్ అయిన ఆర్ఎస్ఎస్ లో మూడు రాష్ట్రాలకుసంఘ్ చాలక్ గా పనిచేసి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తరువాత ఆమెకు విశాఖ వాల్తేరులో ఉన్న సొంత ఇంటిని వివేకానంద మెడికల్ ట్రస్ట్ కు ఇచ్చి ఆమె వేరే ప్రాంతానికి వెళ్లిన గొప్ప మానవతావాది ప్రొఫెసర్ శాంతమ్మ. ఆమె ఇలాగే ఆరోగ్యంగా ఉండి మరిన్ని కొత్తకొత్త విషయాలు సమాజానికి అందిస్తూ భావిభారత యువతకు మంచి సేవలు అందించాలని కోరుకుంటున్నారు విద్యార్థులు.

యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

- ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ సీఈవో సన్నీ భండార్కర్
- ఎలైట్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభం
- హైదరాబాద్‌లోని డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీ వేదికగా జులై21వరకు పోటీలు

సోమాజిగూడ,జులై18(ప్రజాజ్యోతి) : యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా కాలేజియేట్ స్లామ్ షోడౌన్ (సీఎస్ఎస్) ఆధ్వర్యంలో

హైదరాబాద్‌లోని డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీలో ఎలైట్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభమైందని ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ సీఈవో సన్నీ భండార్కర్ పేర్కొన్నారు. గురువారం సోమాజిగూడ లో వారు మాట్లాడుతూ.. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, కళాశాలలోని యువత ప్రతిభను ఒకేచోట చేర్చే వేదిక అని, ఈ ఈవెంట్ జులై21 వరకు జరగనుందని, పన్నెండు లక్షల రూపాయల ప్రైజ్ ఉందని, ఇందులో పురుష విజేతలకు ఆరు లక్షలు, మహిళా విజేతలకు ఆరు లక్షలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. భారతీయ బాస్కెట్‌బాల్ భవిష్యత్తు వేదుకగా మారుతుందని, అత్యుత్తమ విశ్వవిద్యాలయ క్రీడాకారులు ఈ స్థాయిలో పోటీపడడాన్ని చూసి సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ అథ్లెట్లు జాతీయ వేదికపై పోటీ పడేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశమన్నారు. రౌండ్ రాబిన్ ఆకృతిని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇది ఛాంపియన్‌లను నిర్ణయించడానికి ఉత్కంఠభరితమైన పోటీతో ముగుస్తుందన్నారు. ఈ టోర్నమెంట్ కేవలం పోటీకి సంబంధించినది కాదని, భారత బాస్కెట్‌బాల్ భవిష్యత్తును సుగమం చేయనుందని తెలిపారు. అత్యుత్తమ కాలేజియేట్ ఆటగాళ్లను ఒకచోట చేర్చడం ద్వారా సీఎస్ఎస్ నేషనల్స్ యువ క్రీడాకారులు కళాశాల క్రీడల నుంచి ప్రొఫెషనల్ లీగ్‌లకు మారడానికి ఒక మార్గాన్ని రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- బేగంపేట్ టిటిఐ ఎపిపి జి శంకర్ రాజు

హైదరాబాద్,జులై18(ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేనింగ్ ఇంస్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు తెలిపారు. గురువారం బొల్లారం రిసాలబజార్ లోని ప్రబుత్వ ఉన్నత పాఠశాల విద్యార్తులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి అన్నారు. రోడ్డు భద్రత, నియమాల గురించి వారి బోధనాంశాలలో కూడా చేర్చాలి అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలని, పిల్లలు రోడ్డు దాటునప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో తెలియజేశారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంచుకొని వాటిని పాటించాలి అని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించి తప్పకుండ జీబ్రా లైన్ వద్ద మాత్రమే రోడ్ దాటాలి, ఫుట్ పాత్ లను ఉపయోగించుకోవాలి తెలిపారు. సిగ్నల్ జంప్ చేయరాదని, అందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ఆటోలో ఐదుగురికంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఆ ఆటో ఎక్కరాదని డ్రైవర్ మత్తులో ఉంటే అలాంటి ఆటోలో ప్రయాణించరాదు అని సూచించారు. స్కూల్ యాజమాన్యం కూడా అలాంటి ఆటోల పై నిఘా ఉంచాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలి అన్నారు. అతి

వేగంతో స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్లను గుర్తించి యాజమాన్యం వారిపై తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు, హెడ్ మాస్టర్ సునీత, వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సందర్భంగా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవల పట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్ లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇతర కేంద్రాలు, దేశవ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే, విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించడకుండా ఉంచాలని తెలిపింది.

హాల్‌టిక్కెట్లు ఇవ్వరా?

మొదటిపేజీ తరువాయి..



పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుఫు న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

సైక్లోథాన్ నిర్వహించిన ఎస్బిఐ

హైదరాబాద్ జులై 18, (ప్రజా జ్యోతి) ఎస్ బి ఐ హైదరాబాద్ సర్కిల్ సిబ్బందిలో సుస్థిరత చొరవ చ ర్యలను ప్రోత్సహించడానికి పివి జ్ఞాన్ భూమి, నెక్లెస్ రోడ్, హైదరాబాద్ వద్ద

సైక్లోథాన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 2023 బ్యాచ్‌కు చెందిన ప్రొ బేషనరీ అధికారులు, సీనియర్ అధికారులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈవెంట్ యొ క్క థీమ్ పెడల్ ఫర్ ది ప్లానెట్ టు కేర్ ఆఫ్ మా ల్యాండ్, మా భవిష్యత్తు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనర ల్ మేనేజర్ రాజేష్ కుమార్, సర్కిల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు జెండా ఊపి ప్రారంభించా రు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, వ్యవ సాయ రంగం, పరిశ్రమలు, మౌ లిక సదుపాయాలు, విద్య, సై న్స్ అండ్ టెక్నాలజీ వంటి సుస్థి రత దిశగా భారతదేశ ప్రయాణంలో ఎస్‌బిఐ దాని ఉద్యోగు లు ఎల్లప్పుడూ తోడుగా ఉం డేందుకు గర్వపడుతున్నారని అన్నారు. ఇటీవల ఎస్‌బిఐలో చేరిన యువ అధికారుల మన స్సుల్లో సుస్థిరత సంస్కృతిని పెంపొందించేందుకు, హైదరా బాద్ సర్కిల్ పెడల్ ఫర్ ది ప్లా నెట్ థీమ్‌తో సైక్లోథాన్ కార్యా చరణను చేపట్టింది. ఈ సంద ర్భంగా రాజేష్ కుమార్ మాట్లా డుతూ, కార్బన్ పాదముద్రను తగ్గించడానికి, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని పెంపొందించ డంలో కార్బన్ ఆఫ్‌సెట్టింగ్‌ను పెంచడంలో సర్కిల్ పాల్గొంటు న్నట్లు చెప్పారు. క్లైమేట్ ఫైనా న్స్‌లో భారతదేశాన్ని నడిపిం చాలని బ్యాంకుల ఆకాంక్ష– 20 55 నాటికి నికర సున్నా ఉద్గా రాల మార్గంతో, అంటే ఎస్ బి ఐ ఏర్పడి వందేళ్లు పూర్తవుతా యి. 2030 నాటికి కార్బన్ న్యూట్రాలిటీని సాధించాలనే స్వచ్ఛందంగా ఊహించిన ల క్ష్యాన్ని సాధించడానికి బ్యాంక్ తన కార్యకలాపాల యొక్క కా ర్బన్ పాదముద్రను తగ్గిస్తుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా గ్రీన్ ఇనీషియేటివ్‌లో భాగంగా, దేశీయ స్థూల అడ్వాన్స్‌లలో 7.5% గ్రీన్ అడ్వాన్స్‌లుగా ఉ ం డేలా చేయడం మాబ్యాంకుల లక్ష్యం అని రాజేష్ కుమార్ అన్నారు.దీన్ని సాధించడానికి, తమ బ్యాంక్ హౌసింగ్ లోన్ ప్రా జెక్ట్‌లో భాగంగా రూఫ్‌టాప్ సో లార్ ఫోటోవోల్టాయిక్ సిస్టమ్ లకు ఫైనాన్సింగ్ చేయడంపై దృష్టి సారిస్తోంది. రెసిడెన్షియ ల్

హౌసింగ్ ప్రాజెక్ట్‌లను ప్రోత్స హించడానికి – సుస్థిరత చొరవ కింద బిల్డింగ్ డిజైన్‌లో భాగంగా నీటి నిర్వహణ, వ్యర్థాల నిర్వ హణ, సోలార్ ఫోటోవోల్టాయి క్‌లను అమలు చేయడం కోసం బ్యాంక్ 25 బిపిఎస్ వడ్డీ రేటు రాయితీని అందిస్తోంది. అలా గే, బ్యాంక్ గ్రీన్ కార్ లోన్, సూ ర్య శక్తి సోలార్ ఫైనాన్స్, ఫైనా న్స్ టు బయో ఫ్యూయల్ ప్రాజె క్ట్‌లు, కంప్రెస్డ్ బయోగ్యాస్ వం టి సస్టైనబిలిటీ లింక్డ్ లోన్‌లను సస్టైనబుల్ ఆల్టర్నేటివ్ టువ ర్డ్స్ అఫర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్ పథకం కింద ప్రోత్సహిస్తోంది. మల్టిలేటరల్స్/ డి ఎఫ్ ఎల్ లు/ గ్రీన్ బాండ్‌లు/ సస్టైనబిలి టీ–లింక్డ్ ఇన్‌స్ట్రుమెంట్స్/ గ్రీన్ లోన్‌లు/ డొమెస్టిక్ గ్రీన్ డిపా జిట్లు మొదలైన వాటి నుండి గ్రీన్ లైన్ క్రెడిట్‌ల ద్వారా 25% గ్రీన్ అడ్వాన్స్‌లను అందించా లని బ్యాంక్ భావించింది. గ్రీన్ సెక్టార్‌లు, పునరుత్పాదక / సు స్థిరత ప్రాజెక్టులకు రుణాలు ఇ వ్వాలని బ్యాంక్ ఆశించింది. రాబోయే సంవత్సరాల్లో పెరు గుదల ఈ దిశలో, నిధుల అవ సరాలను తీర్చడానికి బ్యాంక్ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్ పథకాన్ని ప్రారంభించింది. ఇంకా, మా సర్కిల్ యోనో, గ్రీన్ పిన్ జనరేషన్ ప్రాసెస్, డిజిటలై జేషన్ ద్వారా వర్చువల్ డెబిట్ కార్డ్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తమ సర్కిల్ శక్తి పొదుపు పద్ధ తులు, వర్షపు నీటి సంరక్షణ, సౌర విద్యుత్ ప్లాంట్ల సంస్థాప న, పర్యావరణ అనుకూల ప దార్థాల వినియోగం, దాని భవ నాలు, మౌలిక సదుపాయాల కోసం ఐజిబిసి సర్టిఫికేషన్‌ను అభ్యసించడం ద్వారా గ్రీన్ ఇని షియేటివ్‌లను స్వీకరించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967